నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | శుక్రవారం 14-1-2022 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 135 | పేజీలు: 4 | వెల: రూ.1/-

తెలంగాణకు సేవ చేయడంలో హ్యాపీగా ఉన్నా: కేటీఆర్

హైదరాబాద్, జనవరి 13:ట్విటర్‌లో మంత్రి కేటీఆర్ ప్రశ్నోత్తరాల కార్యక్రమం నిర్వహించారు. యూపీ ఎన్నికల్లో ఎస్పీ పక్షాన ప్రచారం చేస్తారా అన్న ప్రశ్నకు.. సంప్రదింపుల తర్వాత చెబుతానని కేటీఆర్ అన్నారు.

ఇప్పటికిప్పుడు ట్రెండ్స్ చూస్తుంటే యూపీలో ఎస్పీ వైపు ఉందని కేటీఆర్ తెలిపారు. కేటీఆర్ జాతీయ రాజకీయాల్లో వస్తారా అన్న ప్రశ్నకు.. తాను తెలంగాణకు సేవ చేయడంలో హ్యాపీగా ఉన్నానని కేటీఆర్ స్పష్టం చేశారు. కేటీఆర్‌తో చర్చకు సిద్ధమన్న రేవంత్ సవాల్‌పై కేటీఆర్ ఇలా స్పందించారు.

తాను 420లతో చర్చలు జరపనని కేటీఆర్ చెప్పారు.

తెలుగు రాష్ట్రాల్లో వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

హైదరాబాద్, జనవరి 13:తెలుగు రాష్ట్రాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రముఖ ఆలయాల్లో ఉత్తర ద్వారం నుంచి భక్తులు దర్శనాలు చేసుకుంటున్నారు. కరోనా మార్గదర్శకాలను పాటిస్తూ ఆలయాల్లో దర్శనాలు జరుగుతున్నాయి. ముక్కోటి ఏకాదశి సందర్భంగా వైష్ణవ ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. కరోనా విజృంభణతో పలు ఆలయాల్లో ఆలయ అధికారులు ఆంక్షలను కూడా విధించారు. కోవిడ్ ఉధృతి దృష్ట్యా పలు ఆలయాల్లో వైకుంఠద్వార దర్శనాలు రద్దు చేసినట్లు ప్రకటించాయి.

తిరుమలలో ..

తిరుమలలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామి అమ్మవార్లకు భక్తులు విశేష పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు కొనసాగుతున్నాయి. కరోనా మార్గదర్శకాలను పాటిస్తూ ఆలయంలో దర్శనాలు జరుగుతున్నాయి. వేకువ జాము నుంచే భక్తులు, ప్రముఖులు స్వామివారిని దర్శించుకునేందుకు భారీగా తరలి వచ్చారు. శ్రీవారిని సీజేఐ ఎన్వీ రమణ దంపతులు, జస్టిస్ లలిత్, జస్టిస్ రితురాజ్..ఏపీ హైకోర్టు సీజే పీకే మిశ్రా, డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, మంత్రులు గౌతమ్‌రెడ్డి, అనిల్ యాదవ్, వెల్లంపల్లి, బాలినేని..అవంతి శ్రీనివాస్, ఆదిమూలపు సురేష్, రంగనాథరాజు, ఎంపీలు ప్రభాకర్‌రెడ్డి, మార్గాని భరత్..ఎమ్మెల్యేలు రోజా, శిల్పా చక్రపాణిరెడ్డి, సీఎం రమేష్ దంపతులు, మాజీ మంత్రి చినరాజప్ప తెలంగాణ మంత్రి హరీష్‌రావు దర్శించుకున్నారు. గోవిందనామ స్మరణలతో తిరుమలకొండలు మార్మోగుతున్నాయి. భద్రాద్రిలో..

భద్రాద్రి: భద్రాద్రి రామయ్య సన్నిధిలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఏడు వారాల నగలతో సీతారాములు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అధికారులు ఉత్తరద్వార దర్శనానికి భక్తులకు అనుమతి నిరాకరించారు. వేకువ జాము నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు భారీగా తరలి వచ్చారు. కరోనా మార్గదర్శకాలను పాటిస్తూ ఆలయాల్లో దర్శనాలు జరుగుతున్నాయి.

ధర్మపురిలో..

ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు జరుగుతున్నాయి. యోగ, ఉగ్ర నరసింహస్వామి, వేంకటేశ్వరస్వామికి మహా క్షీరాభిషేకం చేశారు. స్వామివారిని మంత్రి కొప్పుల ఈశ్వర్ దర్శించుకున్నారు.

శ్రీశైలంలో..

కర్నూలు: శ్రీశైలంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామిఅమ్మవార్లకు భక్తులు విశేష పూజలు నిర్వహిస్తున్నారు. ఉత్తర ద్వారం ద్వారా స్వామిఅమ్మవార్ల దర్శనమిస్తుంది. ఆలయ మాడవీధుల్లో రావణ వాహనంపై స్వామిఅమ్మవార్ల ఊరేగింపు సాగుతుంది. ఏకాదశి సందర్భంగా భక్తులతో కిటకిటలాడుతున్నాయి.

సింహాచలంలో..

విశాఖ: సింహాచలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్తర ద్వారం ద్వారా లక్ష్మీనరసింహస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. వేకువ జాము నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు భారీగా తరలి వచ్చారు. ఓమైక్రాన్ కేసులు పెరుగుతుండడంతో తొలిపూజకు అనువంశిక ధర్మకర్త అశోక్‌గజపతిరాజు హాజరుకాలేదు. భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కరోనా మార్గదర్శకాలను పాటిస్తూ ఆలయాల్లో దర్శనాలు జరుగుతున్నాయి.

మల్లికార్జున ఖర్గేకు కరోనా పాజిటివ్

న్యూఢిల్లీ, జనవరి 13:దేశంలో కరోనా మహమ్మారి మళ్ళీ తన ప్రతాపాన్ని చూపిస్తోంది. ఈ క్రమంలో సామాన్య ప్రజల నుంచి సెలబ్రిటీల వరకు ఎవరినీ ఈ వైరస్ వదలడం లేదు. తాజాగా కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గేకు కరోనా పాజిటివ్ గా నిర్ధారణ అయింది. ఖర్గే నమూనాలను బుధవారం ఆర్టీ-పీసీఆర్ పరీక్ష కోసం పంపగా పాజిటివ్ గా తేలిందని, ప్రస్తుతం ఆయనకు ఎలాంటి లక్షణాలు లేవని, హోం ఐసోలేషన్‌లో ఉన్నట్లు ఖర్గే కార్యదర్శి రవీంద్ర గరిమెళ్ళ ఓ ప్రకటనలో తెలిపారు. ఖర్గే రెండు డోసులు తీసుకున్నారు. అయితే బూస్టర్ డోసు తీసుకునేందుకు అయన అర్హులు కారు. ఎందుకంటే బూస్టర్ డోసు తీసుకోవాలంటే రెండో డోసు నుంచి కనీసం తొమ్మిది నెలల గ్యాప్ అవసరం. ఢిల్లీలోని ఖర్గే కార్యాలయంలోని గరిమెళ్లతో సహా ఐదుగురు సిబ్బందికి కొద్ది రోజుల క్రితం వైరల్ వ్యాధి సోకింది. ప్రస్తుతం వారందరూ హోమ్ ఐసోలేషన్‌లో బాగా కోలుకుంటున్నారు. గత రెండు రోజులుగా ఖర్గేతో పరిచయం ఉన్నవారు తమ లక్షణాలను గమనించి, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా తమను తాము పరీక్షించుకోవాలని ఆయన సూచించారు.

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో వర్షాలు

హైదరాబాద్, జనవరి 13:తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో పలు చోట్ల వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్ లో ఇవాళ ఉదయం నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఎల్బీనగర్, వనస్థలిపురం, అంబర్ పేట్, హిమాయత్‌నగర్, రామంతపూర్, గోల్నాక, నాగోల్, నాంపల్లి, ఖైరతాబాద్, హనబ్ ట్యాంక్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, సోమాజిగూడ, దిల్‌షుఖ్‌నగర్, ఉప్పల్, మలక్‌పేట్, సైదాబాద్ తదితర ప్రాంతాల్లో భారీగా వర్షం కురుస్తోంది. మూడు రోజులుగా తెలంగాణలోని నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, వరంగల్, వికారాబాద్ తదితర పలు జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలకు పంటలకు పెద్దఎత్తున నష్టం వాటిల్లింది.

ఇక ఏపీలోని పలు జిల్లాల్లో ఉదయం నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. కృష్ణా జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విజయవాడలో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. మొక్కజొన్న, పత్తి, వరి, పండు మిర్చి పంటలకు నష్టం వాటిల్లింది. మరో మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.

అస్సాం, నాగాలాండ్ గవర్నర్‌కు కోవిడ్ పాజిటివ్

న్యూఢిల్లీ, జనవరి 13:దేశంలో కోవిడ్ పాజిటివ్ కేసులు రోజువారీగా లక్షల్లోనే నమోదవుతున్నాయి. కోవిడ్ కట్టడి చర్యల్లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో అస్సాం, నాగాలాండ్ గవర్నర్ జగదీష్ ముఖికి కోవిడ్ పరీక్షలు నిర్వహించారు. కోవిడ్ పరీక్షల్లో గవర్నర్ జగదీష్ ముఖికి పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు వైద్యాఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. వైద్యుల సూచనల మేరకు గత సాయంత్రం గౌహతిలో ఉన్న అపోలో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం గవర్నర్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు అధికారులు చెప్పారు. గవర్నర్ భార్యకు కూడా కోవిడ్ పరీక్షలు నిర్వహించారు. కోవిడ్ పరీక్షల్లో ఆమెకు కోవిడ్ నెగటివ్ గా వచ్చిందని అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం గవర్నర్ భార్య రాజ్‌భవన్‌లో ఉన్నారు.

హక్కుల కోసం పోరాటం చేద్దాం: రాఘవులు

హైదరాబాద్, జనవరి 13: హక్కుల కోసం రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పోరాటం చేయాలని సీపీఎం పోలిట్ బ్యూరో సభ్యుడు రాఘవులు అన్నారు. నగరంలో ఆయన మీడియాతో మాట్లాడారు. హక్కుల కోసం కలసి పోరాడుదామని సీఎం కేసీఆర్‌ను కేరళ సీఎం పినరయి విజయన్ కోరారని ఆయన తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి రాజ్యాంగ హక్కులను బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోందని ఆయన ఆరోపించారు. యూపీలో బీజేపీకి మౌర్య రాజీనామా చేసినందుకు ఆరేళ్ళ క్రితం కేసును తిరగదోడి వేధిస్తున్నారన్నారు. వేధింపులను అరికట్టేందుకు బీజేపీకి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యవాదులు నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

బీజేపీ హయాంలో పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు భారీగా పెరిగిపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎరువుల ధరలు భారీగా పెరిగాయి కానీ.. గిట్టుబాటు ధరలు పెరగలేదన్నారు. ధరలను అదుపులో ఉంచడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వంపై సీపీఎం పోరాటాలకు సిద్ధమవుతోందని ఆయన తెలిపారు. కార్మిక కోడ్, ధరల పెరుగుదల, ప్రభత్వ సెక్టార్ల అమ్మకంపై ఫిబ్రవరిలో సీపీఎం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపనుందని ఆయన పేర్కొన్నారు. సమాఖ్య వ్యవస్థ కోసం సీపీఎం ఉమ్మడి కార్యాచరణ రూపొందిస్తోందని ఆయన తెలిపారు.

నకిలీ కాల్ సెంటర్ ముఠా అరెస్ట్ : స్టీఫెన్ రవీంద్ర

హైదరాబాద్, జనవరి 13: నకిలీ కాల్ సెంటర్ ముఠాను అరెస్ట్ చేసినట్టు సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర వెల్లడించారు.

నేడు మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "అంతర్జాతీయ క్రెడిట్ కార్డులను ముఠా క్లోనింగ్ చేస్తోంది. మొహాలీ, పంజాబ్‌కి చెందిన ఏడుగురు ముఠాను సైబారాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ముఠాకి చెందిన నవీన్ బొటాని కీలక సూత్రధారిగా ఉన్నాడు. విదేశాల్లో ఉన్న వారికి క్రెడిట్ కార్డులను ముఠా సప్లై చేస్తోంది. ఆన్‌లైన్ ద్వారా క్రెడిట్ కార్డులను ముఠా అమ్ముతోంది. ఇంటర్నేషనల్ క్రెడిట్ కార్డులను టార్గెట్‌గా చేసుకొని మోసాలకు పాల్పడుతున్నారు. ఇప్పటి వరకూ 50 కోట్లకు పైగా మోసానికి పాల్పడ్డారు" అని వెల్లడించారు.

ఎన్నికల సర్వేలు ఫెయిల్ అవుతాయి: అఖిలేష్ యాదవ్

లఖ్‌నవూ, జనవరి 13: ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలపై వస్తున్న సర్వేలు అన్ని అవాస్తవమని ఎన్నికల ఫలితాల అనంతరం నిరూపితమవుతుందని సమాజ్‌వాదీ పార్టీ అధినేత, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ అన్నారు. ప్రస్తుతం వస్తున్న ఒపీనియన్ పోల్స్ సర్వేల్లో ఉత్తరప్రదేశ్‌లో మరోసారి కమలం అధికారం చెపడుతుందని చెప్తున్నాయి. 2017 అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే మెజారిటీ తగ్గినప్పటికీ బీజేపీ తన అధికారాన్ని నిలబెట్టుకుంటుందని వెల్లడిస్తున్నాయి.

అయితే ఈ విషయమై అఖలేష్ మాట్లాడుతూ "ఈ ఎన్నికల్లో యూపీలో నిర్వహించే సర్వేలు అన్నీ విఫలమవుతాయి. ఇప్పుడు వెలువడుతున్న సర్వే ఫలితాలకు ఎన్నికల తర్వాత వచ్చే ఫలితాలు భిన్నంగా ఉంటాయి. ఈ ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీ అత్యధిక మెజారిటీతో గెలుస్తుంది. భారతీయ జనతా పార్టీ ఈ ఎన్నికల్లో ఓడుతుంది" అని అన్నారు.

ఇప్పటికి వెలువడుతున్న ఒపీనియన్ పోల్ సర్వేల్లో భారతీయ జనతా పార్టీ 215-250 సీట్లు గెలుస్తుందని చెప్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 312 సీట్లు గెలుచుకుంది. ఇక సమాజ్‌వాదీ పార్టీ గత ఎన్నికల్లో 47 సీట్లు గెలుచుకోగా.. ఈ ఎన్నికల్లో 100 సీట్ల వరకు గెలుస్తుందనే అంచనాలు వస్తున్నాయి. ఇక రాష్ట్రంలో మరొక ప్రధాన పార్టీ అయిన బహుజన్ సమాజ్ పార్టీ 30 లోపు స్థానాలనే గెలుస్తుందని సర్వేలు చెబుతున్నాయి. గత ఎన్నికల్లో 19 స్థానాలు మాత్రమే గెలిచిన బీఎస్‌పీ 22.23 శాతం ఓట్ బ్యాంక్‌తో రెండవ స్థానంలో నిలిచింది. అయితే ఈసారి ఓట్ల శాతంలో కూడా బీఎస్‌పీ బాగా వెనకబడి పోనున్నట్లు సర్వేలు చెబుతున్నాయి.

రైతుల మీద కక్ష సాధింపుతో బండి సంజయ్ వ్యాఖ్యలు: ఎర్రబెల్లి

హైదరాబాద్, జనవరి 13: 'బండి సంజయ్‌కు దమ్ముంటే కేసీఆర్, కేటీఆర్ మీద చేయి వెయ్యమనండి.. ప్రజలే ఉరికించి కొడతారు. అరెస్ట్ చేయిస్తామని ఒకడు.. జైలుకు పంపిస్తామని ఒకడు పిచ్చికుక్కల్లా మాట్లాడుతున్నారు' అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పేర్కొన్నారు. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్రం రైతుల మీద కక్ష సాధింపుతో ఉందన్నారు. ఎరువుల విషయంలో బీజేపీ నేతలు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారన్నారు. కేంద్రం దిగి వచ్చి రైతులకు గిట్టుబాటు ధర నిర్ణయించాలన్నారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ ఏవేవో ప్రగల్భాలు పలికాడన్నారు. కాంగ్రెస్ రైతులకు వ్యతిరేకంగా చేసినప్పుడు రేవంతే విమర్శలు చేశాడని ఎర్రబెల్లి పేర్కొన్నారు. ఎస్సారెస్పీ నాశనం కావటానికి కారణం కాంగ్రెస్ కాదా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఎడారి కావటానికి కారణం కాంగ్రెస్, బీజేపీలేనన్నారు. రైతులను పక్కదోవ పట్టించవద్దని... దొంగ చట్టాల పేరుతో రైతులను బీజేపీ మోసం చేస్తోందన్నారు. మీ రాష్ట్రాల్లో ఏం చేశారో.. మేము ఏం చేశామో చర్చకు కేటీఆర్ సిద్ధమని ఎర్రబెల్లి పేర్కొన్నారు. రైతులకు మద్దతుగా దేశ వ్యాప్త ఉద్యమం చేస్తామన్నారు. కేంద్రం రైతు అనుకూల నిర్ణయాలు తీసుకునే వరకూ టీఆర్ఎస్ పోరాడుతూనే ఉంటుందని ఎర్రబెల్లి తెలిపారు.

భర్తకు బెయిల్ ఇప్పిస్తానని.. ఓయో లాడ్జికి రప్పించి

హైదరాబాద్, జనవరి 13:జైలులో ఉన్న భర్తకు బెయిల్ ఇప్పిస్తానని నమ్మించి ఇంటికి వచ్చిన ఓ వ్యక్తి కత్తితో మహిళను బెదిరించి లైంగికదాడికి పాల్పడిన సంఘటన ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇన్‌స్పెక్టర్ సైదులు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. బాలానగర్‌కు చెందిన మహిళ అదే ప్రాంతానికి చెందిన వ్యక్తిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. బాలానగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ ఎం.డి.జహంగీర్ ఆమె భర్తతో స్నేహం ఉండటంతో తరచూ ఇంటికి వచ్చేవాడు. గత ఏడాది గంజాయి కేసులో ఆమె భర్త జైలుకు వెళ్లాడు.

ఆ సమయంలో ఇంటికి వచ్చిన జహంగీర్ నీ భర్తకు బెయిల్ ఇప్పిస్తానని, న్యాయవాదిని కూడా తానే ఏర్పాటు చేస్తానని చెప్పాడు. లాయర్‌తో మాట్లాడాలని ఎస్ఆర్‌నగర్‌లోని ఎస్‌వీఆర్ ఓయో లాడ్జికి రప్పించి ఆమెను కత్తితో బెదిరించి లైంగిక పాల్పడ్డాడు. ఈ విషయాన్ని ఎవరికైనా చెపితే నీ కుమారుడితో పాటు భర్తను చంపుతానని బెదిరించాడు. గత కొద్ది రోజులుగా జహంగీర్ లైంగిక వేధింపులకు పాల్పడుతుండటంతో బాధితు రాలు బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు కేసును ఎస్ఆర్‌నగర్‌కు బదిలీ చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

కేంద్రం కక్షసాధింపు చర్యలు: శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, జనవరి 13: కేంద్రం కక్షసాధింపు చర్యలకు దిగుతోందని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మండిపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మొన్నటి వరకు పంటలు కొనం అన్నారని, ఇప్పుడు పంటలే వద్దు అనేలా కేంద్రం ఎరువుల ధరలు పెంచిందని విమర్శించారు. ఉద్యోగులకు అత్యధిక జీతభత్యాలు ఇస్తున్నది సీఎం కేసీఆర్ మాత్రమేనని తెలిపారు. కేంద్రం తీరును చూస్తే పార్లమెంట్‌ను కూడా ప్రైవేట్ పరం చేస్తారేమో? అని ప్రశ్నించారు. లాభాల్లో ఉన్న సంస్థలను ప్రైవేట్‌కు అప్పగిస్తున్నారని శ్రీనివాస్‌గౌడ్ దుయ్యబట్టారు.

బెంగాల్‌లో ఘోర రైలు ప్రమాదం.. పట్టాలు తప్పిన ఆరు బోగీలు

పశ్చిమ బెంగాల్ జనవరి 13:పశ్చిమ బెంగాల్‌లో ఘోర రైలుప్రమాదం సంభవించింది. బికనీర్- గౌహతి ఎక్స్‌ప్రెస్ రైలు డొమోహని వద్ద అదుపుతప్పింది. రైలు పట్టాలు తప్పడంతో పలువురు ప్రయాణికులు బోగీల్లోనే చిక్కుకున్నారు. దీంతో వీరికి తీవ్రగాయాలయ్యాయి. ఘటన స్థలానికి చేరుకున్న అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు.

స్థానికుల సహాయంతో క్షత గాత్రులను ఆసుపత్రికి తరలించారు. సాయంత్రం ఐదుగంటలకు ప్రమాదం జరిగినట్లు అధికారులు భావిస్తున్నారు. ప్రమాదం జరిగే సమయంలో ట్రైన్ 40 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్నట్లు సమాచారం. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు. కాగా, రైలు ప్రమాదంపై ప్రధాని మోదీ.. పశ్చిమ బెంగాల్ సీఎం మమత బెనర్జీతో మాట్లాడారు.

ప్రజారవాణాకు ఆటంకం కలిగిస్తే బాగుండదు : మంత్రి పువ్వాడ..

హైదరాబాద్, జనవరి 13:ప్రజలకు ప్రయాణం భారం కాకుండా సులభంగా జరిగేందుకు చర్యలు చేపట్టామని రవాణా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి అజయ్ హెచ్చరించారు.

ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు, ఇతర వాహనాలు నిబంధనలు అతిక్రమించి రోడ్లపై తిరిగిన, పండుగ సందర్భంగా అధిక ఛార్జీలు వసూలు చేసి ప్రజారవాణాకు ఆటంకం కలిగిస్తే ఉక్కుపాదం మోపాలని అధికారులను మంత్రి అజయ్ కుమార్ ఆదేశించారు.

ప్రధానంగా పర్మిట్ కండిషన్, కమర్షియల్ లగేజీ తీసుకెళ్లడం, అనుమతికి మించి ప్రయాణికులకు ఎక్కించుకోవడం, అధిక చార్జీలు వసూలు చేయడంపై ఆర్టీఏ అధికారులు దృష్టి సారించారని మంత్రి పేర్కొన్నారు.

హైదరాబాద్ నగర శివారు ప్రాంతాలు, ప్రధాన కూడళ్లతో పాటు జిల్లాల్లోని జాతీయ రహదారులపై విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని అధికారులకు మంత్రి పువ్వాడ అజయ్ సూచించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా బస్సు డ్రైవర్లకు పోలీసుల సహకారంతో డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్‌లు నిర్వహించాలన్నారు. రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్? పేట రింగ్ రోడ్డు వద్ద శంషాబాద్ ? బెంగళూరు ? హైదరాబాద్ జాతీయ రహదారిపై రవాణా శాఖ అధికారులు సోదాలు చేశారని నిబంధనలు పాటించని, అధిక ఛార్జీలు వసూలు చేస్తున్న 4 ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు చేసినట్లు మంత్రి వెల్లడించారు.

అకాల వర్షంతో అపార నష్టం

అలంపూర్, జనవరి 13:: అకాల వర్షం అన్నదాతకు అపార నష్టాన్ని కలిగించింది. జోగులాంబ గద్వాల జిల్లాలోని పలుచోట్ల బుధవారం రాత్రి నుంచి మొదలైన వాన గురువారం ఉదయం వరకు ఎడతెరిపి లేకుండా కురిసింది. అలంపూర్, ఉండవెల్లి మండలాల పరిధిలో కురిసిన వర్షాలకు చేతికి వచ్చిన పంటలు పూర్తిగా నేలకొరిగాయి. అలంపూర్ మండల పరిధిలో ఖరీఫ్ సీజన్‌లో కొంత ఆలస్యంగా వేసిన మొక్కజొన్న, మినప, పొగాకు, పత్తి పంటలు అకాల వర్షాలతో నష్టపోయాయి. చేతికి వచ్చిన ఎర్ర మిరప కల్లాలలో ఆరబెట్టుకోగా తడిసిపోయింది. కొంత మంది రైతులు ఎర్ర మిర్చిపై టార్పాలిన్లు వేసి కాపాడుకున్నా అధిక వర్షం నమోదు కావటంతో కల్లంలో పారిన నీళ్లు మిర్చిని తడిసి ముద్ద చేసింది. అలంపూర్ మండల పరిధిలో 43.6 మిల్లీ మీటర్ల వర్షం నమోదైంది.

గౌరవెల్లి నుంచి ప్రగతి భవన్‌కు పాదయాత్ర: ఎమ్మెల్యే రఘునందన్

హుస్నాబాద్, జనవరి 13:: ఫిబ్రవరి రెండోవారంలో గౌరవెల్లి ప్రాజెక్ట్ నుంచి పాదయాత్ర ద్వారా ప్రగతి భవన్‌కు వెళ్లి సీఎం కేసీఆర్‌కు నిర్వాసితుల సమస్యలు విన్నవిస్తామని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు తెలిపారు. గౌరవెల్లిలో భూనిర్వాసితులతో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో గౌరవెల్లి ప్రాజెక్టు భూనిర్వాసితుల సమస్యలపై సీఎం కేసీఆర్‌ను అసెంబ్లీలో నిలదీస్తామని ఆయన ప్రకటించారు. కమీషన్ల కోసమే కేసీఆర్ ప్రాజెక్టుల రీడిజైన్ చేశారని ఆయన ఆరోపించారు. నిర్వాసితులపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడం అమానుషమని ఆయన పేర్కొన్నారు. ఓట్ల కోసమే దళితబంధు పథకాన్ని తీసుకువచ్చి హుజురాబాద్ ఎన్నికలు ముగిసిన వెంటనే ప్రభుత్వం ఎత్తివేసిందన్నారు.

ఆహ్వానము

రసవాహిని

సంగీత, సాహిత్య సేవా సంస్థ ఆధ్వర్యములో....

ప్రముఖ రచయిత శ్రీ ఆర్. కరుణాకర రావు,
ఎక్స్. అసిస్టెంట్ సాలార్‌జంగ్ మ్యూజియం

రచించిన

"చిరునైవేద్యం"

వచన గేయ కవితల సంపుటి

ఆవిష్కరణ సభ

సభాధ్యక్షులు : శ్రీ బైసా దేవదాసు గారు
ఎడిటర్, నేటి నిజం తెలుగు దినపత్రిక

ముఖ్య అతిథి : డా॥ ఆచార్య మసన చెన్నప్ప,

తేది: 14/01/2022, శుక్రవారము ఉదయం 10 గం॥లకు
వేదిక: రసవాహిని
3-7/2, శివశక్తి కాలనీ, జనప వాష్మిటల్ దగ్గర, వనారం, (ఇ.సి.ఐ.ఎల్. × రోడ్), హైదరాబాద్.

నిర్వహణ
పద్మశాలి, పద్మభాషి డా॥ రాధశ్రీ
ఫోన్ : 9494481210

సూచన:
అందరూ కరోనా నిబంధనలు తప్పనిసరిగా పాటించవలెను.
మాస్కు, శానిటైజర్ తప్పనిసరి...
కనీసం రెండు అడుగుల దూరం పాటించవలెను.

తెలుగు సాహితీ వనం

సాహితీ సౌరభాలు- జూమ్ కథకుల సమ్మేళనం-03

23.01.2022 ఆదివారం ఉదయం 10 గంటలకు

ముఖ్య అతిథి:-
శ్రీ మహమ్మద్ ఖదీర్ బాబు,
ప్రముఖ కథా రచయిత

సభా నిర్వహణ:-
శాంతి కృష్ణ,
శ్రీధర్ రెడ్డి బిల్లా

సహకారం
విజయ గోలి,డా.కృష్ణారావు రెడ్డం,
తాడిమేటి సూర్యప్రకాశ్ రావు,ప్రమోద్ ఆవంచ,
దాకరపు బాబూరావు,నవీన్ చంద్రహోతా

పాల్గొనే కథా రచయితలు:-

డా. కందేపి రాణిప్రసాద్
జ్వలిత డెంచనాల
సందడి అరుణకుమారి
రమాదేవి బాలబోయిన
జయంతి వాసరచెట్ల
రాజ్యలక్ష్మి పోతేపల్లి
వి.వి.వి.కామేశ్వరి
రమణ కుమారి నండూరి
కమల ముక్కు
జ్యోతి మువ్వల
కె.వి.ఎస్.మూర్తి
లిఖిత్ కుమార్ గోదా
రెడ్డి ఈశ్వర్
వాణి శ్రీనివాస్
నాగేశ్వరరావు కందుల

నిర్వహణ: తెలుగు సాహితీ వనం

చరిత్రలో నేటినిజం

కం॥ సడులందు కొనెడి లిఖిత
చదువరులా వక్షస్థలిత్ర చయమును బీయున్
హిత పరిదుసరత్నమునగ
సదుపమ తెలసెందుచుంటు జంధ్యాల మదిన్!!

(జనవరి 14 దత్తకుడు జంధ్యాల జయంతి...)

-రాధశ్రీ
సెల్: 9494481210

ప్రపంచంలోనే అతి పెద్ద స్వచ్ఛంధ సేవాసంస్థ - లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్

(లయన్స్ సేవా సంస్థ వ్యవస్థాపకుడు 'మెల్విన్ జోన్స్ జన్మదినోత్సవం' సందర్భంగా)

ప్రపంచంలోనే అతి పెద్ద స్వచ్ఛంధ సేవాసంస్థగా 200లకు పైగా దేశాల్లో, 46,000 క్లబ్బులు, 1.4 లక్షల స్వచ్ఛంధ సయన్ సేవకులు అనుక్షణం, 365 రోజులు, రోజుకు 24 గంటలు సమాజహిత కార్యక్రమాలను నిర్వహిస్తూ ఐక్యరాజ్యసమితి ప్రశంసలు పొందింది. ఇండియాలో 6,335 క్లబ్బులతో 2,35,000 లయన్ సభ్యులతో ప్రపంచంలోనే అతి పెద్ద సామాజిక సేవా సంస్థగా జనహిత కార్యక్రమాలను అవసరార్థులకు నిర్వహిస్తున్నది. 'వి సర్వ్' అనే నినాదంతో 'సేవలు, స్నేహాలు (సర్వీస్ అండ్ ఫెల్లోషిప్)' అనే లక్ష్య పునాదుల మీద లయన్స్ సంస్థ నిలబడి ఉంది. 'అత్యధిక జీవితంలో స్వచ్ఛంధ సేవా నిరతి ఓ భాగం కావాలని, సమాజహితమే మన మతం కావాలని, ఇవ్వడంలో ఇమిడి ఉన్న సంతృప్తి భాషకు అందని భావమని' నమ్మిన మెల్విన్ జోన్స్ 1917లో చికాగో, యుయస్‌లో ప్రారంభించిన ఒక చిన్న క్లబ్ నేడు ప్రపంచవ్యాప్తంగా వందల దేశాల్లో, వేల క్లబ్బులు, లక్షల జతల సేవల చేతులతో బడుగుల బతుకుల్లో చిరుదీపం వెలిగించడానికి ప్రయత్నాలు చేయడం హర్షదాయకం. ఒక నవ యువకుడు, చురుకైన, బహుర్ముఖుడైన మెల్విన్ జోన్స్ నాటిన చిరు మె?క్క నేడు ప్రపంచవ్యాప్తంగా విస్తరించడం, అవసరార్థులను గుర్తించి నీడనివ్వడం అనే పునాదులపై లయన్స్ సంస్థ సుస్థిర సేవలు అందిస్తూ ఉన్నది. 'విజన్ ఫస్ట్' అనే నినాదంతో ప్రపంచవ్యాప్తంగా వేల ఉచిత నేత్ర ఆసుపత్రులను అంతర్జాతీయ లయన్స్ సంస్థ నిర్వహించడం ముదావహం. సామాజిక సేవలు, మానవీయ విలువల ప్రచారాలు, ఉత్తమ పౌరుల బాధ్యతలు, స్నేహభావ విస్తరణ, అవగాహన కార్యక్రమాలు, ధనం-సమయం-మేధలను స్వచ్ఛందంగా వెచ్చించగల పౌరులను లయన్స్‌గా ఆహ్వానించడం లాంటి ఉత్తమ లక్ష్యాలతో ప్రపంచ దేశాల్లో లయనిజం వేళ్ళూనుకొని ఉంది.

13 జనవరి 1879న అమెరికన్ అరిజోనాలో మెల్విన్ జోన్స్ జన్మించార. ఇల్లినాయిస్, చికాగోల్లో ఉన్నత విద్యను అభ్యసించారు. రచనలు, సంగీతం, గాత్రం అభిరుచులు కలిగిన మెల్విన్ జోన్స్ తన 33వ ఏట చికాగోలో ఇన్సురెన్స్ ఎజెన్సీ వ్యాపారంలోకి ప్రవేశించి స్థిర పడ్డారు. చికాగో స్థానిక వ్యాపార సంఘానికి సెక్రటరీగా సేవలు అందించారు. 'ఇతరులకు స్వచ్ఛంధంగా చేయూతను ఇవ్వకుండా ఎవరు ఎదగలేరనే' అభిప్రాయాన్ని నమ్మిన మెల్విన్ జోన్స్ స్థానిక వ్యాపారరంగ మిత్రులతో కలిసి స్వచ్ఛంధ సేవా సంస్థను ప్రారంభించే కృషి చేశారు. ఇదే ఆలోచనతో 'ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ లయన్స్ క్లబ్స్' సంస్థను 07 జూన్ 1917న ఏర్పాటు చేసి తొలి కార్యదర్శిగా పని చేశారు. స్వచ్ఛంధ సేవను శ్వాసించిన మెల్విన్ జోన్స్, తన వ్యాపారాన్ని తగ్గించుకొని పూర్తి సమయం లయన్స్ సేవలకు వెచ్చించడం ప్రారంభించి, 'జీవితకాల సెక్రటరీ జనరల్' బిరుదును పొందారు. గులాబీల వలె నిజానికి/సత్యానికి ముళ్లు ఉంటాయని నమ్మిన జోన్స్ 1926లో సంస్థ సిఈఓ, 'గ్లోబల్ గుడ్‌విల్ అంబాసిడర్'గా పేరు తెచ్చుకున్నారు. లయనిజం వ్యాప్తికి జీవితాన్ని అంకితం చేసి పలు లయన్స్ క్లబ్బులు, వివిధ దేశాలు ప్రయాణిస్తూ 'అత్యుత్తమ సమాజ సేవకుడి'గా గుర్తింపు పొందారు. సేవల విస్తరణ నిమిత్తం 1000/- అమెరికన్ డాలర్లు దానం చేసిన లయన్స్ క్లబ్ సభ్యులకు 'మెల్విన్ జోన్స్ ఫెల్లో- యంజెయఫ్' బిరుదును అందించడమనే మంచి సాంప్రదాయం లయన్స్ సంస్థలో ఉండడం సంతోషదాయకం. ప్రపంచ లయన్ సేవకులకు ఆదర్శంగా నిలిచిన మెల్విన్ జోన్స్ తన 82వ ఏట 01 జూన్ 1961న అమరత్వం పొందారు. విశ్వమే కుగ్రామమైన నేటి సమాజంలో స్వచ్ఛంధ సేవకుల అవసరం ఎంతగానో ఉందని, మన సమయంలో కొన్ని నిమిషాలైనా పేదల అభ్యున్నతికి వినియోగించాలనే ఆదర్శాలను మెల్విన్ జోన్స్ జీవితం మనకు తెలియజేస్తున్నది.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

పుదుచ్చేరిలో ఎం.ఎస్.ఎం.ఈ. టెక్నాలజీ సెంటర్ ను ప్రారంభించిన - ప్రధానమంత్రి



న్యూఢిల్లీ, జనవరి 13:ఈ రోజు జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా, పుదుచ్చేరిలో నెలకొల్పిన ఎం.ఎస్.ఎం.ఈ. మంత్రిత్వ శాఖకు చెందిన టెక్నాలజీ సెంటర్ ను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించారు. 122 కోట్ల రూపాయల పెట్టుబడితో, 10 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ ప్రపంచ స్థాయి సాంకేతిక కేంద్రం 20,000 వేల మందికి శిక్షణ ఇవ్వడంతో పాటు, 2,000 ఎం.ఎస్.ఎం.ఈ. లకు మద్దతు ఇస్తుంది; 200 అంకుర సంస్థలను ప్రోత్సహిస్తుంది. తద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థను ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది. ఈ ఎం.ఎస్.ఎం.ఈ. టెక్నాలజీ సెంటర్ ను ప్రధానమంత్రి ప్రారంభించడం వల్ల నైపుణ్యాభివృద్ధికి నూతన ఉత్సాహం లభించడంతో పాటు; స్థానిక యువతలో వ్యవస్థాపక స్ఫూర్తి పెంపొందుతుంది.

ఈ కార్యక్రమంలో - కేంద్ర మంత్రులు శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్; శ్రీ నారాయణ్ రాణే; శ్రీ భాను ప్రతాప్ సింగ్ వర్మ; శ్రీ నిషిత్ ప్రమాణిక్; డా. తమిళిసై సౌందరరాజన్ తో పాటు, పుదుచ్చేరి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. రంగస్వామి; పలువురు రాష్ట్ర మంత్రులు; పార్లమెంటు సభ్యులు పాల్గొన్నారు.

ఫ్లాగ్ షిప్ టెక్నాలజీ సెంటర్ సిస్టమ్స్ కార్యక్రమం కింద దేశవ్యాప్తంగా అభివృద్ధి చేసిన టెక్నాలజీ సెంటర్లు ఉత్పత్తి సౌకర్యాలు, మానవ వనరులను అభివృద్ధి చేయడం, సలహాలు, సంప్రదింపులు అందించడం, ఉత్తమ పద్ధతులను అనుసరించడం, పోటీతత్వాన్ని అభివృద్ధి చేయడం ద్వారా ఇప్పటికే ఏర్పాటైన ఎం.ఎస్.ఎం.ఈ. లతో పాటు, భవిష్యత్తులో ఏర్పాటు చేసే ఎం.ఎస్.ఎం.ఈ. లకు కూడా మద్దతు ఇస్తున్నాయి.

ఎం.ఎస్.ఎం.ఈ. మంత్రిత్వ శాఖ, తాను చేపట్టిన వివిధ ప్రయత్నాలు, కార్యక్రమాల ద్వారా సమ్మిళిత వృద్ధిని సాధించడానికి, స్థిరమైన ఉపాధి అవకాశాలను అందించడానికి, తద్వారా ప్రధానమంత్రి కోరుకునే ఆత్మ నిర్భర్ భారత్ ను సాధించే దిశగా ఈ రంగాన్ని పునరుద్ధరిస్తోంది.

ఈ చర్య విద్యార్థులందరికీ "ఈజ్ ఆఫ్ సైన్స్" సాధించడంలో సహాయపడుతుంది: డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, జనవరి 13:కేంద్ర మంత్రి (స్వతంత్ర బాధ్యత) శాస్త్ర సాంకేతిక, సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) భూ విజ్ఞాన, పర్సనల్ పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్లు, అటామిక్ ఎనర్జీ, స్పేస్ శాఖలు నిర్వహిస్తున్న డాక్టర్ జితేంద్ర సింగ్ అన్ని సైంటిఫిక్ ఫెలోషిప్‌లు, గ్రాంట్లు స్కాలర్‌షిప్‌ల కోసం ఒకే ఒక్క దరఖాస్తు విధానాన్ని ప్రతిపాదించారు.

సైన్స్ మినిస్ట్రీస్, సైన్స్ డిపార్ట్మెంట్‌ల కార్యదర్శుల ఉన్నత స్థాయి సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ఫెలోషిప్‌లు రీసెర్చ్ గ్రాంట్‌లను క్రమబద్ధీకరించడం వల్ల ఖర్చు, సమయం ఆదా అవడమే కాకుండా, విద్యార్థులందరికీ , బోధకుల కోసం "ఈజ్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్" సాధించడంలో సహాయపడగలదని పిలుపునిచ్చారు.

స్ట్రీమ్‌లైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ శేఖర్ మండే, సీఎస్ఐఆర్ కార్యదర్శి, భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎం. రవిచంద్రన్, శాస్త్ర సాంకేతిక విభాగం కార్యదర్శి డాక్టర్ ఎస్. చంద్రశేఖర్, బయోటెక్నాలజీ విభాగం కార్యదర్శి డాక్టర్ రాజేష్ గోఖలే, సీనియర్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు..

ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ మరియు భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ (MoES) ఆధ్వర్యంలో విద్యార్థులకు, వివిధ స్థాయిలలోని పరిశోధకులకు (పాఠశాల/UG/PG/PhD/పోస్ట్-) స్కాలర్‌షిప్/ఫెలోషిప్‌లను అందించే అనేక పథకాలు ఉన్నాయని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలియజేసారు. టనీఇ/ఖీం/విదేశాల నుండి తిరిగి ప్రవేశించడం ఉదాహరణకు, ఆూఎఖీ మరియు ఆఖ, జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ (ఏఖీఈ) కోసం వేర్వేరు పరీక్షలను నిర్వహిస్తాయి. అదేవిధంగా, ఆూ, ఆఖ మరియు ఆూఎఖీ విదేశాల నుండి పోస్ట్‌డాక్టరేట్ / రీసెర్చ్ అసోసియేట్ షిప్ రీ-ఎంట్రీ కోసం పథకాలను కలిగి ఉన్నాయని ఆయన చెప్పారు. ఏదేమైనప్పటికీ, ఈ విభాగాలన్నింటికీ ప్రత్యేక ప్రకటనలు ఇంటర్వ్యూ/ఎంపిక ప్రక్రియలు ఉంటాయి కాబట్టి విద్యార్థులు/పరిశోధకులు వేర్వేరు ఫార్మాట్‌లలో వేర్వేరు పోర్టల్‌లలో దరఖాస్తు చేసుకోవాలి, విద్యార్థుల మధ్య పోటీకి దారితీసే బహుళ పరీక్షలు లేదా ఇంటర్వ్యూలను ఎదుర్కోవలసి ఉంటుంది. ఈ పరిస్థితి విద్యార్థులకు సమయం తీసుకుంటుంది కానీ నిధుల ఏజెన్సీల ద్వారా గ్రాంట్‌ల పంపిణీకి ఎంపిక ప్రక్రియలో చాలా సమయం మరియు వనరులు ఉపయోగపడతాయి.

విద్యార్థులు ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తించిన డాక్టర్ జితేంద్ర సింగ్ ఓనీూ మరియు ఓనీఖా కింద అన్ని స్కాలర్‌షిప్‌లు మరియు ఫెలోషిప్‌ల కోసం ఒకే వెబ్ ఇంటర్‌ఫేస్‌ను రూపొందించే ఆలోచనను రూపొందించారు. పథకాలను విద్యార్థి-కేంద్రీకృతం చేయడం, ప్రక్రియలను సులభతరం చేయడం లక్ష్యం. ఒకసారి అమలు చేసిన తర్వాత, నాలుగు విభాగాలు అన్ని స్కాలర్‌షిప్/ఫెలోషిప్ పథకాలను ఒకే పోర్టల్‌లో కలుస్తాయని విద్యార్థులు బహుళ దరఖాస్తులు సమర్పించాల్సిన వివిధ పోర్టల్‌లను సందర్శించాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు.

ప్రక్రియలను సరళీకృతం చేయడం ఏకరూపతను తీసుకురావడం, విద్యార్థులు/పరిశోధకులకు సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ అందించడం, వేగవంతమైన ప్రక్రియను అనుసరించడం ఫెలోషిప్‌లను సకాలంలో విడుదల చేయడం, డూప్లికేటిని తొలగించడం, ప్రక్రియను ఏకీకృతం చేయడం లావాదేవీ ఖర్చులను తగ్గించడం వంటి చర్యలు ఉంటాయని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. స్కాలర్‌షిప్‌లు ఫెలోషిప్‌ల కోసం సింగిల్ విండో అవకాశం ప్రధాన ఉపయోగం. ప్రస్తుతం కొనసాగుతున్న కొన్ని పథకాలను విలీనం చేసే అవకాశాలను అన్వేషించాలని మంత్రిత్వ శాఖలను కోరామని, స్పాన్సర్ చేసే సంస్థల నుంచి పొందిన మద్దతు లేఖల ఆధారంగా పరిశోధకులకు ఫెలోషిప్ గ్రాంట్‌లను నేరుగా బదిలీ చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు.

స్కాలర్‌లు, విద్యార్థులకు ఫెలోషిప్‌లు/పరిశోధన గ్రాంట్‌ల మంజూరు , విడుదలలో జాప్యం గురించి అనేక ఫిర్యాదులు అందుతున్నందున ఈ చర్య తీసుకున్నట్లు డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. అంతేకాకుండా, ప్రతి విభాగానికి అటువంటి ఫెలోషిప్ గ్రాంట్‌లను మంజూరు చేయడానికి, పర్యవేక్షించడానికి దాని స్వంత వ్యవస్థ, యంత్రాంగం ఉంటుంది. పైన పేర్కొన్న అంశాల నేపథ్యంలో, సమాచారాన్ని పొందడం, దరఖాస్తు, ఎంపిక, గ్రాంట్లను సకాలంలో విడుదల చేయడం సమర్థవంతంగా వినియోగించుకోవడం, పర్యవేక్షించడం వంటి మొత్తం ప్రక్రియను క్రమబద్ధీకరించాల్సిన అవసరం ఉందని మంత్రి చెప్పారు.

తమిళనాడులో 11 వైద్య కళాశాలలు.. 'సీఐసీటీ' కొత్త ప్రాంగణానికి ప్రధాని ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జనవరి 13: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ తమిళనాడులో 11 కొత్త వైద్య కళాశాలలతోపాటు సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్లాసికల్ తమిళ్ (సీఐసీటీ) కొత్త ప్రాంగణాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవీయతోపాటు డాక్టర్ ఎల్.మురుగన్, డాక్టర్ భారతి పవార్, తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం.కె.స్టాలిన్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని ప్రసంగిస్తూ- రాష్ట్రంలో 11 వైద్య కళాశాలలతోపాటు సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ క్లాసికల్ తమిళ్ కొత్త భవనం ప్రారంభంతో తమిళ సమాజ ఆరోగ్యం ఉన్నతస్థాయికి చేరడమేగాక మనదైన సంస్కృతితో అనుబంధం మరింత దృఢమవుతుందని అన్నారు.

దేశంలో వైద్యుల కొరత చిరకాల సమస్య కాగా, ప్రస్తుత ప్రభుత్వం ఈ సంక్లిష్ట అంతరాన్ని తొలగించేందుకు ప్రాధాన్యమిస్తున్నదని ప్రధానమంత్రి పేర్కొన్నారు. తాము 2014లో పాలన పగ్గాలు చేపట్టేనాటికి దేశవ్యాప్తంగా 387 వైద్య కళాశాలలు మాత్రమేనని గుర్తుచేస్తూ, కేవలం ఏడేళ్లలోనే 54 శాతం వృద్ధితో ఈ సంఖ్య 596కు పెరిగిందని వివరించారు. అదేవిధంగా మెడికల్ అండర్/పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్ల సంఖ్య 2014లో 82 వేలు కాగా.. గత ఏడేళ్ల వ్యవధిలో దాదాపు 80 శాతం పెరుగుదలతో నేడు రమారమి 1.48 లక్షలకు చేరిందని ప్రధాని చెప్పారు. ఇక 2014నాటికి దేశంలో 'ఎయిమ్స్' సంఖ్య 7 మాత్రమే కాగా.. ఆ తర్వాతి కాలంలో మరింత పెరిగి నేడు 22కు చేరిందని ఆయన వెల్లడించారు. అదే సమయంలో వైద్యవిద్య రంగంలో మరింత పారదర్శకత దిశగా అనేక సంస్కరణలు తీసుకొచ్చామని చెప్పారు. ఇటీవల ఉత్తరప్రదేశ్‌లో ఏకకాలంలో 9 వైద్య కళాశాలలను ప్రారంభించానని ప్రధానమంత్రి గుర్తు చేశారు. అయితే, నేడు తమిళనాడులో ఒకేసారి 11 వైద్య కళాశాలలకు శ్రీకారం చుట్టడంద్వారా తన రికార్డును తానే బద్దలు కొట్టుకున్నానని చమత్కరించారు. నీలగిరి పర్వత జిల్లాతోపాటు ప్రగతికాముక జిల్లాలు రామనాథపురం, విరుదునగర్‌లలో వైద్య కళాశాలల ఏర్పాటుతో ప్రాంతీయ అసమతౌల్య పరిష్కారం సాధ్యమైందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

జీవిత కాలంలో ఒకసారి ముంచుకొచ్చే కోవిడ్-19 వంటి మహమ్మారి మన ఆరోగ్య రంగం ప్రాధాన్యాన్ని పునరుద్ఘాటించిందని ప్రధానమంత్రి అన్నారు. కాబట్టి ఆరోగ్య సంరక్షణ రంగంలో పెట్టుబడులు పెట్టే సమాజంలకే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ రంగంలో అనేక సంస్కరణలు తెచ్చిందని గుర్తుచేశారు. ఇందులో భాగంగా పేదలకు అత్యుత్తమ నాణ్యత, సరళ వ్యయంతో ఆరోగ్య సంరక్షణ అందుబాటులోకి తెస్తూ ప్రవేశపెట్టిన 'ఆయుష్మాన్ భారత్' పథకం ఒక వరం వంటిదని పేర్కొన్నారు. అలాగే మోకాలి కీళ్ల మార్పిడి పరికరాలు, రక్తనాళాల్లో వేసే స్టెంట్లు వంటి వైద్య ఉపకరణాల ధర మునుపటితో పోలిస్తే మూడో వంతుకు దిగివచ్చిందన్నారు. పేద మహిళలకు రూపాయికే శానిటరీ న్యాప్‌కిన్ అందించడం ద్వారా వారి ఆరోగ్యకర జీవనశైలి మెరుగవుతుందని ఆయన చెప్పారు. దేశంలో? ముఖ్యంగా జిల్లాల్లో ఆరోగ్య మౌలిక వసతుల కల్పనతోపాటు ఆరోగ్య పరిశోధనలలో సంక్లిష్ట అంతరాలను పరిష్కరించడాన్ని 'ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ మౌలిక వసతుల కార్యక్రమం' లక్ష్యంగా పెట్టుకున్నదని వివరించారు.

తమిళనాడుకు రానున్న ఐదేళ్లలో రూ.3 వేల కోట్లకుపైగా సహాయం అందుతుందని ప్రధాని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ఆరోగ్య-శ్రేయో కేంద్రాలు.. జిల్లా ప్రజారోగ్య ప్రయోగశాలలు.. అత్యవసర చికిత్స విభాగాల ఏర్పాటుకు ఈ సాయం తోడ్పడుతుందని పేర్కొన్నారు.

రాబోయే రోజుల్లో- "భారతదేశం నాణ్యమైన, సరళవ్యయంతో అందుబాటులోగల ఆరోగ్య సంరక్షణ గమ్యం కావాలన్నది నా ఆకాంక్ష. వైద్య పర్యాటకానికి కూడలికాగల సదుపాయాలన్నీ భారత్‌లో ఉన్నాయి. మన వైద్యుల ప్రతిభాపాటవాలను బట్టి నేనిలా చెప్పగలుగుతున్నాను" అని ప్రధాని అన్నారు. అదే సమయంలో దూరవైద్య విధానంపైనా దృష్టి సారించాల్సిందిగా ఆయన వైద్యులకోరారు.

తమిళ భాష సంస్కృతి, సుసంపన్నత తనను సదా సమ్మోహితం చేస్తుంటాయని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. "ఐక్యరాజ్య సమితిలో ప్రసంగించే సందర్భంగా అతి ప్రాచీన ప్రపంచ భాషల్లో ఒకటైన తమిళంలో కొన్ని పదాలు పలికే సదవకాశం ఓసారి లభించడం నా జీవితంలోని సంతోషకర క్షణాల్లో ఒకటి" అని ఆయన గుర్తుచేసుకున్నారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో తమిళ భాషాధ్యయనంపై 'సుబ్రమణ్య భారతి పీఠం' ఏర్పాటు చేయడం తమ ప్రభుత్వానికి దక్కిన గౌరవంగా ఆయన పేర్కొన్నారు. తన పార్లమెంటు నియోజకవర్గంలోగల ఈ పీఠం తమిళ భాషపై ఆసక్తిని మరింత పెంచుతుందన్నారు.

జాతీయ విద్యావిధానం-2020లో భారతీయ భాషలు, విజ్ఞాన వ్యవస్థలను ప్రోత్సహించేందుకు ప్రాధాన్యం ఇవ్వడం గురించి ప్రధానమంత్రి వివరించారు. ఈ మేరకు మాధ్యమిక, ప్రాథమికోన్నత స్థాయిలో తమిళాన్ని ప్రాచీన భాషగా అధ్యయనం చేసే వీలుందని ఆయన చెప్పారు. ఆడియో వీడియోల ద్వారా వివిధ భారతీయ భాషల్లోని వంద వాక్యాలను పాఠశాల విద్యార్థులకు పరిచయం చేయడంలో భాగంగా రూపొందించిన 'భాషా-సంగమం'లో తమిళం కూడా ఒకటని ఆయన వెల్లడించారు. అలాగే 'భారతవాణి' ప్రాజెక్టు కింద తమిళంలో అత్యధిక సారాంశాన్ని డిజిటలీకరించినట్లు చెప్పారు. "పాఠశాలల్లో మాతృభాషతోపాటు స్థానిక భాషలలో విద్యాబోధనను మేం ప్రోత్సహిస్తున్నాం. అంతేగాక విద్యార్థులకు భారతీయ భాషల్లో ఇంజనీరింగ్ వంటి సాంకేతిక కోర్సులను కూడా ప్రభుత్వం అందుబాటులోకి తెస్తోంది" అని వివరించారు.

దేశంలో భిన్నత్వంలో ఏకత్వం స్ఫూర్తిని పెంపొందించి, ప్రజలను మరింత సన్నిహితం చేసేందుకు 'ఒకే భారతం-శ్రేష్ఠ భారతం' ద్వారా కృషి చేస్తున్నామని ప్రధాని చెప్పారు. "హరిద్వార్‌లోని ఓ బాలుడు తిరువళ్లువర్ విగ్రహాన్ని చూసి, ఆయన ఔన్నత్యాన్ని తెలుసుకున్నపుడు ఆ యువ మేధస్సులో 'ఒకే భారతం-శ్రేష్ఠ భారతం' బీజం పడినట్లే కాగలదు" అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత కోవిడ్ సంక్షోభ సమయంలో ముందుజాగ్రత్తలు పాటించడమేగాక కోవిడ్ నిర్దిష్ట జీవనశైలిని అనుసరించాలని ఆయన ప్రతి ఒక్కరినీ కోరారు.

తమిళనాడులో కొత్త వైద్య కళాశాలలను రూ.4,000 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో దాదాపు రూ.2,145 కోట్లు కేంద్రం నుంచి అందుతుండగా తమిళనాడు ప్రభుత్వం మిగిలిన నిధులను సమకూరుస్తుంది. కాగా, రాష్ట్రంలోని విరుదునగర్, నామక్కల్, నీలగిరి, తిరుప్పూర్, తిరువళ్లూరు, నాగపట్నం, దిండిగల్, కళ్లకురిచ్చి, అరియలూర్, రామనాథపురం, కృష్ణగిరి జిల్లాల్లో ఈ వైద్య కళాశాలలు ఏర్పాటవుతాయి. దేశవ్యాప్తంగా సరళ వ్యయంతో కూడిన వైద్యవిద్యకు ప్రోత్సాహం, ఆరోగ్య మౌలిక వసతుల మెరుగుపై ప్రధానమంత్రి చేస్తున్న నిరంతర కృషికి అనుగుణంగా ఈ వైద్య కళాశాలలు ఏర్పాటవుతున్నాయి. వీటన్నిటిలో కలిసి 1450 సీట్లు అందుబాటులోకి రానుండగా, 'ప్రస్తుత జిల్లా/రిఫరల్ ఆసుపత్రులకు అనుబంధంగా కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు కేంద్ర ప్రాయోజిత పథకం' కింద ఈ కళాశాలలు ప్రారంభమవుతాయి. ఈ పథకం కింద ప్రభుత్వ లేదా ప్రైవేట్ వైద్య కళాశాల లేని జిల్లాల్లో కొత్త కళాశాలు ఏర్పాటవుతాయి.

భారతీయ వారసత్వ రక్షణ, పరిరక్షణతోపాటు భారతీయ ప్రాచీన భాషలను ప్రోత్సహించాలన్న ప్రధానమంత్రి దార్శనికతకు అనుగుణంగా చెన్నైలో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్లాసికల్ తమిళ్ (సీఐసీటీ) కొత్త ప్రాంగణం ఏర్పాటవుతోంది. ఈ కొత్త ప్రాంగణం ఏర్పాటుకు రూ.24 కోట్లు వ్యయం కాగా, కేంద్ర ప్రభుత్వమే పూర్తి నిధులు అందించింది. దీంతో ఇప్పటిదాకా అద్దె భవనంలో నడుస్తున్న 'సీఐసీటీ' ఇక మూడంతస్తుల కొత్త భవనంలోకి మారుతుంది. కొత్త ప్రాంగణంలో విశాలమైన గ్రంథాలయం, ఇ-లైబ్రరీ, సమావేశ మందిరాలు, మల్టీమీడియా హాలు నిర్మించబడ్డాయి. కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ పరిధిలోని 'సీఐసీటీ' ఒక స్వయంప్రతిపత్తిగల సంస్థ. ప్రాచీన తమిళ భాషపై పరిశోధన కార్యకలాపాల ద్వారా ఆ భాష ప్రాచీనత్వం, వైశిష్ట్యాన్ని మరింతగా వెలుగులోకి తెస్తుంది. ఈ సంస్థ గ్రంథాలయంలో 45,000 ప్రాచీన తమిళ పుస్తకాలతో కూడిన అపూర్వ గ్రంథనిధి ఉంది. ప్రాచీన తమిళ భాషను ప్రోత్సాహంతోపాటు విద్యార్థులకు చేయూతనిచ్చే దిశగా సదస్సులు, చర్చాగోష్ఠులు, శిక్షణ కార్యక్రమాలు వగైరాల నిర్వహణతోపాటు విద్యార్థి పరిశోధక సభ్యత్వం మంజూరు వంటి విద్యా కార్యకలాపాలు చేపడుతుంది. తమిళ ఐతిహాసిక గ్రంథం 'తిరుక్కురళ్'ను వివిధ భారతీయ భాషలతోపాటు 100 విదేశీ భాషలలోకి అనువదించి ప్రచురించడం కూడా ఈ సంస్థ లక్ష్యంగా ఉంది. ఈ నేపథ్యంలో ప్రాచీన తమిళ భాషకు ప్రపంచవ్యాప్త ప్రాచుర్యం కల్పించే క్రమంలో ఈ కొత్త ప్రాంగణం 'సీఐసీటీ'కి కార్యసాధన అనుకూల వాతావరణాన్ని సృష్టించగలదనడంలో సందేహం లేదు.

స్వామి వివేకానంద బోధనలు నేటికీ మరింత వర్తిస్తాయి: :స్వామి బోధమయానంద

న్యూఢిల్లీ, జనవరి 13:స్వామి వివేకానంద బోధనలు నేడు మరింత సముచితమైనవని, ఇంకా రాబోయే వెయ్యి సంవత్సరాల పాటు యువతకు స్ఫూర్తిని ఇస్తూనే ఉంటాయని వివేకానంద ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ , రామకృష్ణ మఠం, హైదరాబాద్ డైరెక్టర్ స్వామి బోధమయానంద అన్నారు.

జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకునే స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని బుధవారం హైదరాబాద్ లోని సమాచార ,ప్రసార మంత్రిత్వ శాఖ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబి) , రీజనల్ అవుట్ రీచ్ బ్యూరో (ఆర్ వోబి) సంయుక్తంగా నిర్వహించిన "బలమైన యువత ? బలమైన భారతదేశం" పై వెబినార్ లో స్వామి బోధమయానంద కీలకోపన్యాసం చేస్తూ, యువత మానసికంగా, ఆధ్యాత్మికంగా బలంగా మారడానికి స్వామి వివేకానంద బోధనల నుండి ప్రేరణ పొందాలని అన్నారు. భారతదేశాన్ని మరింత బలంగా, శక్తివంతంగా మార్చడానికి వ్యక్తిత్వ నిర్మాణదారులుకావాలని ఆయన యువతకు ఉద్బోధించారు.

భారతదేశ స్వాతంత్ర్య 75 సంవత్సరాలకు గుర్తుగా జరుపుకుంటున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ను ప్రస్తావిస్తూ, మన స్వాతంత్ర్య సమరయోధుల సహకారాన్ని గుర్తు చేసుకోవడానికి , జాతి నిర్మాణంలో మన పాత్రను నిర్వచించడానికి ఇది సరైన సందర్భం అని స్వామిజీ అన్నారు. స్వామి వివేకానంద ఉపాధ్యాయ, నాణ్యమైన విద్య పాత్రను నొక్కి చెప్పారని, ఇటీవల భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం -(ఎన్ ఈపీ -2020)లో ఆయన ఆలోచనలు చేర్చబడ్డాయని ఆయన అన్నారు.

'' ఈ నాడు యువతకు శారీరక, మానసిక బలం లోపించి చివరికి వారిపై వారు విశ్వాసాన్ని కోల్పో తున్నారు. సరైన సమయంలో సరైన పరిజ్ఞానాన్ని సరైన మార్గంలో ఇచ్చే సంస్థలను నిర్మించాల్సిన అవసరం ఉంది", అని ఆయన అన్నారు. మానసికంగా, ఆధ్యాత్మికంగా , శారీరకంగా బలంగా మారడానికి మూడు మార్గాలను వివరిస్తూ, మనం ఏమి వింటామో, మనం ఏమి చూస్తామో , ఏమి చదువుతామో అవి చాలా ముఖ్యమని ఆయన అన్నారు. రోజుకు కనీసం 15 నుంచి 20 పేజీల స్ఫూర్తిదాయక పుస్తకాన్ని చదవడానికి స్వీయ విశ్లేషణ, అభ్యాసం అంటే 'స్వధ్యయం' అభ్యసించాలని ఆయన యువతకు సూచించారు.

ఉపాధ్యాయుడి ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, గూగుల్ కేవలం సమాచారాన్ని అందించగలదు కానీ ప్రేరణ ను అందించదని స్వామిజీ అన్నారు. మంచి ఉపాధ్యాయుడు విద్యార్థిలో ఉత్తమమైనది తీసుకు వస్తాడని, వ్యక్తిత్వ నిర్మాణంలో సహాయ పడతాడని అన్నారు. 'శిక్షణ పొందిన మనస్సు తప్పు చేయదు' అని ఆయన అన్నారు.

పిఐబి , ఆర్ ఒబి డైరెక్టర్ శ్రీమతి శృతి పాటిల్ తన ప్రారంభోపన్యాసంలో, దేశ నిర్మాణానికి దోహద పడేలా యువత ను ప్రేరేపించడానికి స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటారని

బీజేపీని ప్రజలు బొంద పెట్టడం ఖాయం: ఎమ్మెల్యే గాదరి

హైదరాబాద్, జనవరి 13:కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై టీఆర్ఎస్ ఎమ్మెల్యే గాదరి కిశోర్ మండిపడ్డారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని చెప్పిన మోదీ.. వ్యవసాయ పెట్టుబడిని రెట్టింపు చేసి రైతులను నట్టేట ముంచుతున్నారని మండిపడ్డారు. రైతుల నడ్డి విరిచే విధంగా ఎరువుల ధరలను వంద శాతం పెంచడం దుర్మార్గం అని అన్నారు. దీనికితోడు పెట్రోల్, డిజీల్ ధరలు పెంచడం రైతాంగానికి నష్టం జరుగుతుందన్నారు. గత 90 రోజుల్లో ఎరువుల ధరలను డబుల్ చేశారని ధ్వజమెత్తారు.

ఎరువుల ధరలు పెరిగితే..ఆ భారాన్ని కేంద్ర ప్రభుత్వం భరించాలన్నారు. రైతులపై భారం పడకుండా సబ్సిడీ కేంద్రం ఇవ్వాలన్నారు.

ఎరువుల ధరల భారాన్ని రైతులపై మోపడం కేంద్రానికి తగదన్నారు. వ్యవసాయంలో ఎస్ఎస్ స్వామినాథన్ సిఫారసులను అమలు చేయడంలో మోదీ సర్కార్ విఫలమైందని విమర్శించారు. మోటార్ల వద్ద మీటర్లను పెడతామంటూ రైతులపై మరో భారం మోపాలని కేంద్రం చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేట్ వ్యవసాయాన్ని తీసుకురావాలని చూస్తున్న బీజేపీ కుట్రను రైతులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతుల సంక్షేమం కోసం బృహత్తర పథకాలను సీఎం కేసీఆర్ తీసుకువచ్చారన్నారు. రైతాంగానికి మేలు జరిగే విధంగా సీఎం కేసీఆర్ తీసుకునే నిర్ణయాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పారు. మోదీ పతనం ప్రారంభం అయిందన్న ఎమ్మెల్యే కిశోర్.. 5 రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీని ప్రజలు బొంద పెడతారని జోస్యం చెప్పారు. రైతు వ్యతిరేక మోడీని రాజకీయంగా పాతరేయాలని పేర్కొన్నారు.

ఇద్దరు యువతుల మధ్య లవ్.. పారిపోయి పెండ్లి కూడా చేసుకున్నారు..

న్యూఢిల్లీ, జనవరి 13:ఇద్దరు యువతుల మధ్య పరిచయం ప్రేమగా మారింది. ఒకరిని చూడకుండా మరొకరు ఉండలేని పరిస్థితి వచ్చింది. ఒకరికొకరు మనుసులు ఇచ్చిపుచ్చుకున్నారు. జీవితాంతం కలిసే ఉండాలని నిర్ణయించుకున్నారు. ఇంట్లో వాళ్లను ఎదురించారు.. పారిపోయి వచ్చి పెళ్లి కూడా చేసుకున్నారు. ఈ ఘటన రాజస్థాన్? రాష్ట్రంలోని చురు జిల్లా రతన్‌గఢ్‌లో జరిగింది.

హరియాణాలోని జింద్ ప్రాంతానికి చెందిన 22 ఏళ్ల యువతి రతన్?గఢ్?లోని తన సోదరి అత్తారింటికి ఏడాది క్రితం వచ్చింది. ఈ క్రమంలో తన సోదరి ఆడపడుచు(18)తో ఆమెకు ఫ్రెండ్ షిప్ ఏర్పడింది. కొద్ది రోజులకు వారి స్నేహం ప్రేమగా మారింది. ఒకరికొకరు మనుసులు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ క్రమంలోనే వారి ప్రేమ ఇంట్లో వాళ్లకు తెలిసింది. దీంతో ఇదేం పని అంటూ వారి నిర్ణయానికి అడ్డుచెప్పారు. ఇద్దరు కలుసుకోకుండా చేశారు.

గత నవంబర్ 12న రతన్‌గఢ్‌కు చెందిన యువతి ఇంట్లో నుంచి బయటకు వచ్చేసింది. హరియాణాలోని అదంపుర్ మండీకి చేరుకుని తన ప్రేయసిని కలుసుకుంది. ఇద్దరూ కలిసి అక్కడి నుంచి ఫతేబాద్‌కు చేరుకుని పెళ్లి చేసుకున్నారు. ఆ తర్వాత జింద్‌లో రెండు నెలలుగా కాపురం ఉంటున్నారు. నవంబర్ 14న యువతి తండ్రి.. తన కుమార్తె కనిపించటం లేదని రతన్‌గఢ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆమె కోసం వెతకటం ప్రారంభించారు. కాగా, నిన్న ఆ ఇద్దరు యువతులను పోలీసులు గుర్తించారు. తమ నిర్ణయాన్ని మార్చుకోవాలని కుటుంబసభ్యులు, పోలీసులు, అధికారులు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. కానీ, ఆ యువతులు తమ నిర్ణయానికే కట్టుబడి ఉంటామని భీష్మించుక్కూర్చున్నారు. కలిసే ఉంటామని తెగేసి చెప్పేశారు. దీంతో చేసేదేమీ లేక "మీ ఇష్టమైన జీవితాన్నే గడపండి" అని అక్కడి నుంచి పంపించారు పోలీసులు.

ఫ్రంట్ లైన్ వారియర్స్ సేవలు వెలకట్టలేనివి : మమత

కరీంనగర్ జనవరి 13 (నేటినిజం ప్రతినిధి): ఫ్రంట్ లైన్ వారియర్స్ అయిన మున్సిపల్ కార్మికుల సేవలు వెలకట్టలేనివని పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కార్మికులకు బూస్టర్ డోస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కరోనా గత కొన్ని రోజులుగా వేగంగా వ్యాప్తి చెందుతుందని, ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. తప్పనిసరి అయితేనే బయటికి రావాలని, కచ్చితంగా మాస్కులు ధరించడంతో పాటు భౌతిక దూరం పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిరుపతితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

యువతకి పెట్టుబడులు, ఆర్థిక అంశాలపై జ్ఞాన్ దర్శన్ ఛానెల్ ద్వారా అవగాహన

న్యూఢిల్లీ, జనవరి 13:ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ(ఇగ్నో) తో కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలో పనిచేస్తున్న ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ (ఐఈపిఎఫ్ఎ) ఈ రోజు అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. జ్ఞాన్ దర్శన్ ఛానల్ టెలి-లెక్చరింగ్ సౌకర్యాన్ని ఉపయోగించడం ద్వారా పెట్టుబడిదారుల విద్య, అవగాహన మరియు రక్షణ అంశాలపై యువతకు అవగాహన కల్పించి వారిని చైతన్యవంతులను చేయాలన్న లక్ష్యంతో రెండు సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. వర్చువల్ విధానంలో జరిగిన కార్యక్రమంలో రెండు సంస్థలు అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాయి.

ఆర్థిక వ్యవహారాల రంగంలో పనిచేస్తున్న వారికి, భవిష్యత్తులో ఈ రంగంలో ప్రవేశించే వారికి పెట్టుబడులకు సంబంధించిన విద్యా కార్యక్రమాలను వారిలో అవగాహన పెంపొందించేందుకు ఇగ్నో/జ్ఞాన్ దర్శన్ ఛానెల్ సంయుక్తంగా కార్యక్రమాలను ప్రసారం చేస్తాయి. ఐసీఏఐ , ఐసీఎస్ఐ లాంటి ప్రముఖ సంస్థలు, ఐఈపిఎఫ్ఎ, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు, నిపుణుల ఉపన్యాసాలతో కార్యక్రమాన్ని రూపొందించి ప్రసారం చేస్తారు. దేశంలో జరుగుతున్న "ఆజాదీ కా అమృత్ మహోత్సవ్" వేడుకల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని 75 ఎపిసోడ్‌లతో నిర్మించారు. 24లీ7 జ్ఞాన్ దర్శన్ టీవీ ఛానెల్‌లో ప్రత్యక్ష టెలి-లెక్చరింగ్ సిరీస్ లో ఈ కార్యక్రమం ప్రసారం అవుతుంది.

24లీ7 జ్ఞాన్ దర్శన్ టీవీ ఛానెల్‌లో ప్రత్యక్ష టెలి-లెక్చరింగ్ సిరీస్ లో ఈ కార్యక్రమానికి సంబంధించి 26 2021 సంవత్సరం లో ప్రసారం అయ్యాయి. సంబంధిత వర్గాల నుంచి ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. ఇదివరకు ప్రసారం అయిన కార్యక్రమాలు ఐఈపిఎఫ్ఎ అధికార యూ ట్యూబ్ ఛానల్ లో అందుబాటులో ఉన్నాయి. అవహగానా ఒప్పందం కుదిరిన సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో మాట్లాడిన కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ రాజేష్ వర్మ ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నదని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవ్, స్వామి వివేకానంద జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న యువజన ఉత్సవాలు నేపథ్యంలో ఈ రోజు కుదిరిన ఒప్పందం ప్రాధాన్యత సంతరించుకుందని అన్నారు. విద్యాపరమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఇగ్నో, ఐఈపిఎఫ్ఎ లు ప్రజలను విద్యావంతులను చేసి వారిని చైతన్యవంతులను చేస్తున్నాయని అన్నారు. ఆర్థిక వ్యవహారాల అంశాలపై మరింత అవగాహన కల్పించేందుకు ఐఈపిఎఫ్ఎ సహకారం అందిస్తుందని అన్నారు.

ఇగ్నో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఐఈపిఎఫ్ఎతో సంస్థకు కుదిరిన అవగాహనతో రెండు సంస్థల లక్ష్యాలు నెరవేరుతాయని, యువతకి మరింత అవగాహన పెరుగుతుందని అన్నారు.

ఐఈపిఎఫ్ఎ సీఈఓ శ్రీ మనోజ్ పాండే, ఇగ్నో ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సత్యకం, ఐసిఎఐ అధ్యక్షుడు శ్రీ నిహార్ జంబుసరియా, ఐసీఎస్ఐ అధ్యక్షుడు శ్రీ నాగేంద్ర డి రావు, ఇగ్నో,ఐఈపిఎఫ్ఎ, ఐసీఎస్ఐ, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 125 (3) కింద ఐఈపిఎఫ్ ఫండ్ నిర్వహణ కోసం కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 125 ప్రకారం ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ (ఐఈపిఎఫ్ఎ) స్థాపించబడింది. పెట్టుబడిదారుల విద్యను ప్రోత్సహించడం, కంపెనీల చట్టం 2013లోని సెక్షన్‌లు 124 మరియు 125 ప్రకారం సరైన హక్కుదారులకు అవగాహన, రక్షణ, క్లెయిమ్ చేయని షేర్లు, డివిడెండ్‌లు మరియు దానికి బదిలీ చేయబడిన ఇతర మొత్తాలను వాపసు చేయడం లాంటి అంశాలపై ఐఈపిఎఫ్ఎ దృష్టి సారించి పనిచేస్తోంది. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిపాలనా నియంత్రణ లో ఐఈపిఎఫ్ఎ పనిచేస్తుంది.

డిఒఎన్ఇఆర్ మంత్రిత్వ శాఖ కింద అరుణాచల్ ప్రదేశ్‌లోని చాంగ్లాంగ్ కమ్యూనిటీ ఆధారిత సంస్థలు (సిబిఒ) ద్వారా సరఫరా లంకె నిర్వహణ పెంపు

న్యూఢిల్లీ, జనవరి 13:గ్రామీణ ప్రాంతాలలో క్రమబద్ధత లేని మార్కెట్లు, సక్రమంగా లేని డిమాండ్, రవాణా ఆటంకాలు వంటి సవాళ్ళు తరచుగా రైతులు, వ్యవస్థాపకులు తమ ఉత్పత్తులకు సరైన, నిజమైన విలువను పొందకుండా అడ్డుపడుతుంటాయి. ఈ సవాళ్ళను అధిగమించేందుకు, నార్త్ ఈస్ట్రన్ కమ్యూనిటీ రీసోర్స్ మేనేజ్‌మెంట్ సొసైటీ (ఎన్ఇఆర్‌సిఎంఎస్), చాంగ్లాంగ్ కమ్యూనిటీ రిసోర్స్ మేనేజ్‌మెంట్ సొసైటీ (సిసిఆర్ ఎంఎస్) కమ్యూనిటీ ఆధారిత సంస్థలుగా (సిబిఒ) ఏర్పడ్డాయి. ప్రస్తుతం, ఈ సిబిఒలు జిల్లాస్థాయిలో సరఫరా లంకె నిర్వహణను పెంచే దిశగా పని చేస్తున్నాయి.

మధ్యవర్తుల విషవలయం స్థానంలో, సిబిఒలు అల్లం, పసుపు వంటి ముడి ద్రవ్యాలను వ్యక్తిగత రైతుల నుంచి ప్రత్యక్షంగా సేకరిస్తున్నాయి. రైతులు పోటీ మార్కెట్ ధరలకు (కాంపిటీటివ్ మార్కెట్) తమ ఉత్పత్తిని విక్రయించేందుకు ఇది ఒక వేదికను అందిస్తుంది. ముడి సరుకును పొలం నుంచి నేరుగా ప్రాసెసింగ్ యూనిట్‌కు పంపడంతో, వాటి నాణ్యత, తాజాదానం కోల్పోకుండా ఉండడమే కాకుండా, మార్కెట్‌లో ఇతర పోటీదారులకన్నా ఒక మెట్టుపైన ఉండే విధమైన అంతిమ ఉత్పత్తి తయారవుతుంది.

ఉత్పత్తి అనంతరం, లేబిలింగ్ తర్వాత సిసిఆర్ఎంఎస్ - చాంగ్లాంగ్ కోఆపరేటివ్ సొసైటీ (సహకారం సంఘం)లిమిటెడ్ తో కలిసి, స్థానిక విక్రేతదారులు, నాబార్డ్‌కు చెందిన గ్రామీణ మార్టులు ఢహోట్‌ల ద్వారా ఉత్పత్తులను మార్కెట్ చేస్తున్నాయి. వోకల్ ఫర్ లోకల్ అన్న ప్రచారానికి జోడించడం ద్వారా, ఈ చొరవ స్థానిక ఉత్పత్తులను భారీ ఎత్తున ప్రోత్సహించడమే కాకుండా జిల్లా స్థాయిలో వ్యాపార అనుకూల వాతావరణాన్ని బలోపేతం చేస్తోంది.

మియో-ఖాగం బ్లాక్‌లోని నాంఫాయ్ నర్కిల్‌లోని నియోతన్ గ్రామంలో ప్రాసెసింగ్ యూనిట్ వద్ద అల్లాన్ని సేకరిస్తున్న కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్లు (సిబిఒ).

ప్రత్యామ్నాయ వివాద పరిష్కారానికి అత్యంత ప్రభావవంతమైన సాధనంగా ఆవిర్భవించిన - లోక్ అదాలత్

న్యూఢిల్లీ, జనవరి 13:జాతీయ న్యాయ సేవల సాధికార సంస్థ (ఎన్.ఏ.ఎల్.ఎస్.ఏ) పౌరులకు సత్వరంగా, చవకైన న్యాయం అందించడానికి కట్టుబడి ఉంది. ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగాల ద్వారా పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్యను సమర్థవంతంగా తగ్గించడంలో జాతీయ లోక్-అదాలత్ సహకారంపై మరింత దృష్టి పెట్టాలని, ఇటీవల ఎన్.ఏ.ఎల్.ఎస్.ఏ. నిర్ణయించింది.

ఈ లక్ష్యాన్ని సాధించే దిశగా, లోక్-అదాలత్‌ల నిర్వహణ కోసం న్యాయ సేవాధికారులు క్రియాశీల వ్యూహాలు చేపట్టారు. సన్నాహక చర్యగా, అటువంటి లోక్-అదాలత్ ల సమయంలో కేసులను గరిష్టంగా పరిష్కరించేందుకు వీలుగా, ఎన్.ఏ.ఎల్.ఎస్.ఏ., అన్ని రాష్ట్రాలకు చెందిన న్యాయ సేవాధికారులుతో ముందస్తు సంప్రదింపులు, సమీక్షా సమావేశాలను నిర్వహించడం ప్రారంభించింది. ప్రతి జాతీయ లోక్-అదాలత్ నిర్వహణకు ముందు, అన్ని రాష్ట్రాలకు చెందిన న్యాయ సేవల సాధికార సంస్థల కార్యనిర్వాహక అధ్యక్షులతో అనేక సార్లు పరస్పర సమావేశాలు నిర్వహించడం జరిగింది. లోక్-అదాలత్ ల నిర్వహణకు బాధ్యత వహించిన భాగస్వాముల మనోధైర్యాన్ని పెంపొందించడంతో పాటు సన్నాహక ఏర్పాట్ల పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి వీలుగా వ్యక్తిగతంగా ఒకరితో ఒకరు నేరుగా సంప్రదింపులు జరపడానికి చర్యలు చేపట్టడం జరిగింది.

అన్ని సన్నాహక మరియు సమీకరణ చర్యల ప్రభావం, 2021 సంవత్సరంలో అసాధారణమైన సంఖ్యలో కేసులు పరిష్కారం కావడానికి దారితీసింది. దేశవ్యాప్తంగా నిర్వహించిన నాలుగు జాతీయ లోక్-అదాలత్ లలో మొత్తం 1,27,87,329 కేసులు పరిష్కారమయ్యాయి. వీటిలో, భారీ సంఖ్యలో అంటే, 55,81,117 పెండింగ్ కేసులు మరియు రికార్డు స్థాయిలో అంటే 72,06,212 ప్రీ-లిటిగేషన్ కేసులు ఉన్నాయి. ఈ కార్యకలాపాల ద్వారా న్యాయ సేవల అధికారులు దీర్ఘకాల న్యాయ పోరాటాలను ముగించడం లేదా నిరోధించడం ద్వారా సామాన్య పౌరులకు ఉపశమనం కలిగించే పెద్ద సంఖ్యలో కేసులను పరిష్కరించారు.

ఈ విధంగా అపూర్వమైన రీతిలో కేసులను పరిష్కరించడం అంత తేలికైన పని కాదు. సాంకేతిక పురోగతి ద్వారా లభించిన సహకారమే, ఈ విజయానికి ప్రధాన కారణమని చెప్పవచ్చు. న్యాయ సేవా అధికారులు, 2020 జూన్ నెలలో, వివాద పరిష్కారానికి సంబంధించిన సంప్రదాయ రీతులతో సాంకేతికతను సమగ్రపరిచారు. దృశ్య మాధ్యమం ద్వారా నిర్వహించే ఈ లోక్-అదాలత్ లను 'ఈ-లోక్-అదాలత్" లని కూడా పిలుస్తారు. అప్పటి నుండి, జాతీయ లోక్-అదాలత్ లతో సహా అన్ని లోక్-అదాలత్ లు దృశ్యమాధ్యమంతో పాటు హైబ్రిడ్ విధానం ద్వారా కూడా నిర్వహించడం జరుగుతోంది.

ఈ సాంకేతిక పురోగతి కారణంగా, లోక్ అదాలత్ లు పార్టీల లోగిళ్ళకు చేరాయి. పార్టీలు ఇప్పుడు వారి ఇళ్లు లేదా కార్యాలయాల నుండి నేరుగా లోక్-అదాలత్ కార్యకలాపాలలో పాల్గొనగలుగుతున్నారు. వారికి ప్రయాణం చేయడంలో ఎదురయ్యే ఇబ్బందిని అధిగమించి, నిముషాల వ్యవధిలో పూర్తితయ్యే పనికి రోజంతా, వేచి ఉండవలసిన అవసరం ఉండదు. సమయం బాగా ఆదా అవుతాయి. లోక్-అదాలత్ నిర్వహించిన భౌతిక ప్రదేశానికి వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న వ్యక్తులు సైతం పెద్ద సంఖ్యలో దృశ్య మాధ్యమం ద్వారా పాల్గొనడాన్ని అధికారులు గమనించారు. లోక్-అదాలత్ ల తనిఖీ మరియు పర్యవేక్షణకు సమర్థవంతమైన మార్గాలను కూడా అందించడం జరిగింది.

లోక్-అదాలత్ ల విజయానికి మరో ప్రధాన అంశం జాతీయ స్థాయిలో నిర్ణయాత్మక వ్యూహాలను రూపొందించడం. ఈ వ్యూహాల ప్రకారం, రాష్ట్ర న్యాయ సేవాధికారులు, వారి పూర్తి సహకారం, సమన్వయాన్ని నిర్ధారించే లక్ష్యంతో, ప్రతి స్థాయిలో వివిధ భాగస్వాములతో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. న్యాయవాదులు స్నేహపూర్వక విధానాన్ని అనుసరించాలని, అలాగే న్యాయపరమైన పరిష్కార ప్రతిపాదనలకు సంబంధించిన కేసులను పరిష్కరించేందుకు, అటువంటి వ్యాజ్యదారులను ఒప్పించాలని, అధికారులకు మార్గనిర్దేశం చేశారు.

వీటితోపాటు, ఎన్.ఐ. చట్టం కింద కేసులు, ఇతర ఆర్థిక విషయాలతోపాటు బ్యాంక్ రికవరీ కేసులు వంటి పరిష్కారానికి అవకాశాలు ఎక్కువగా ఉన్న చట్టంలోని కొన్ని రంగాలను ప్రత్యేకంగా గుర్తించడం జరిగింది. అటువంటి సందర్భాలలో రాజీకి గల అన్ని అవకాశాలను అన్వేషించాలని అధికారులకు సూచించడం జరిగింది. అటువంటి ఆర్థిక విషయాలకు సంబంధించిన ప్రక్రియల జారీ తో పాటు, పూర్తి ప్రక్రియలను ముందస్తుగా పర్యవేక్షించాలని, అలాగే లోక్-అదాలత్ చేపట్టడానికి ముందు సమావేశాలు నిర్వహించి, ఆయా సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నించాలని అధికారులకు సూచించారు.

కొనసాగుతున్న కరోనా మహమ్మారి సమయంలో పెండింగ్ లో ఉన్న కేసుల సంఖ్య పెరిగిందనే విషయంలో ఎటువంటి సందేహం లేదు. అదేవిధంగా, లోక్-అదాలత్ ల ద్వారా పెద్ద సంఖ్యలో కేసులు పరిష్కారం కావడంతో, దేశంలోని న్యాయ పరిపాలన లో న్యాయ సేవాధికారుల ద్వారా సమతుల్యత ఏర్పడింది. ఇతర వివాద పరిష్కార యంత్రాంగాల కంటే, లోక్-అదాలత్ లు, ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించాయనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. తద్వారా, ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగానికి , ఇది ఒక అత్యంత ప్రభావవంతమైన సాధనంగా ఉద్భవించింది.

ఈ సంవత్సరంలో, కేటగిరీ వారీగా పరిష్కరించబడిన కేసుల జాబితాలో క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు అగ్రస్థానంలో ఉన్నాయి. ఈ విభాగంలో ఇందులో మొత్తం 17,63,233 పెండింగ్ కేసులతో పాటు; 18,67,934 ప్రీ-లిటిగేషన్ కేసులు పరిష్కారమయ్యాయి. ఆ తర్వాత రెండో స్థానంలో, రెవిన్యూ విభాగంలో, 11,59,794 ప్రీ-లిటిగేషన్ కేసులతో పాటు; 14,99,558 పెండింగ్ కేసులు పరిష్కారమయ్యాయి. వీటితో పాటు తర్వాతి స్థానాల్లో, ఎన్.ఐ. చట్టం కింద చెక్-బౌన్స్ కేసులు; బ్యాంక్ రికవరీ కేసులు; మోటార్ ప్రమాదాల క్లెయిమ్ లు; కార్మికులకు సంబంధించిన కేసులు; వివాహాలకు సంబంధించిన కేసులు మొదలైనవి పరిష్కారమయ్యాయి.

ప్రతి ఒక్క పోలీసు బూస్టర్ డోస్ టీకా వేసుకోవాలి : ఎస్పీ సురేందర్..

భూపాలపల్లి, జనవరి 13: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రాథమిక హాస్పిటల్ కోవిడ్ నివారణ చర్యల్లో భాగంగా గురువారం భూపాలపల్లి జిల్లా పరిధిలో బూస్టర్ డోస్ వాక్సిన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ బూస్టర్ డోస్ వేసుకొని అనంతరం మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పోలీసు అధికారి ఖచ్చితంగా బూస్టర్ డోస్ వేసుకోవాలని సిబ్బందికి సూచించారు. కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రతిఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అజాగ్రత్త, నిర్లక్ష్యం వంటివి ప్రాణాంతకం అవుతాయన్న వాస్తవాన్ని గుర్తించి స్వీయ క్రమశిక్షణతో కోవిడ్ నిబంధనలు పాటించాలని తెలిపారు.

కోవిడ్ వలన గతంలో జరిగిన కష్టనష్టాలను గుర్తు చేసుకుని, మరోసారి అటువంటి పరిస్థితులు తలెత్తకుండా ప్రజలంతా అప్రమత్తతతో ఉంటేనే విపత్తును ఎదుర్కొనగలమని ఎస్పీ పేర్కొన్నారు. మాస్క్, భౌతిక దూరం, చేతులు శుభ్రపరుచుకోవడం, ప్రజలు అనవసరంగా బయటకు రాకుండా,గుంపులుగా ఉండకుండా మన సమాజాన్ని కాపాడుకునేందుకు నడుచుకుందామని, చట్టవిరుద్ధంగా ప్రవర్తించే వారిపై జాతీయ విపత్తు చట్టం ప్రకారం జరిమానాలు విధించాలని అన్నారు

జంతు సంరక్షణకు పాటు పడుతున్నవారికి ప్రాణి మిత్ర, జీవ్ దయ అవార్డు...!!

-అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్.

మెదక్, జనవరి 13 (నేటి నిజం ప్రతినిధి)జంతు సంరక్షణకు పాటు పడుతున్న వ్యక్తులు, సంస్థలను ప్రోత్సహించుటకు కేంద్ర జంతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రాణి మిత్ర, జీవ్ దయ అవార్డు లను అందజేస్తున్నదని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జంతు హింసను అరికట్టుటకు 1960 లో చేసిన చట్టం మేరకు జంతు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి జంతు సంక్షేమానికి కృషి చేస్తున్నదని అన్నారు. ప్రధానంగా జంతువులకు అనవసరంగా బాధ కలిగించకుండా, ఇబ్బందులకు గురిచేయకుండా, వాటిని మితిమీరి హింసించకుండా సంరక్షించుటకు బోర్డు కృషి చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగా ఈ బోర్డు జంతు ప్రేమికులను, జంతు సంక్షేమ సంస్థలను మరింత ప్రోత్సహించుటకు ప్రభుత్వం ప్రతి ఏటా అవార్డులను ఇస్తున్నదని ఆమె తెలిపారు. ఫిబ్రవరి 5 న వసంత పంచమి సందర్భంగా జీవ జంతు కళ్యాణ్ దివస్ పేర ఉత్సవాలు నిర్వహిస్తూ ఆ రోజు అవార్డులు ప్రధానం చేస్తారని అన్నారు. ప్రాణి మిత్ర అవార్డుకు 10 సంవత్సరాల అనుభవం, జంతు సంక్షేమానికి నిర్వహించిన కార్యకలాపాలు, సంక్షేమ కార్యక్రమాలు, పరిశోధనలు తదితర అంశాలు ప్రాతిపదికగా ఉంటాయని అన్నారు. అదేవిధంగా జీవ్ దయ అవార్డు కు జంతు సంక్షేమ కార్యక్రమాల అమలుపై 5 సంవత్సరాల అనుభవం ఉండాలని అన్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు, దరఖాస్తు ఫారాలకై www.awbi.in వెబ్ సైట్ ను సందర్శించవలసినదిగా ప్రతిమ సింగ్ సూచించారు. అవార్డులకు అర్హత ఉన్నట్లు భావించిన సంస్థలు, వ్యక్తులు దరఖాస్తు ఫారాలను భర్తీ చేసి అందు వెంట స్వయంగా ధ్రువీకరించిన సంబంధిత పత్రాలను ఈ నెల 15 లోగా కార్యదర్శి, అనిమల్ వెల్ఫేర్ బోర్డు ఆఫ్ ఇండియా, ఔంచి క్యాంపస్, 42 కిమీ మైల్ స్టోన్, ఢిల్లీ- ఆగ్రా హైవే, ఔఊ-2, బల్బభాఘర్ , హర్యానా -121004 చిరునామాకు పంపాలని సూచించారు. అదేవిధంగా స్కాన్ చేసిన ప్రతులను award.awbi2022@gmail.com కు ఈ-మెయిల్ ద్వారా పంపాలని ప్రతిమ సింగ్ పేర్కొన్నారు.

టెలి ఓటింగ్ తో ఆప్ పంజాబ్ సీఎం అభ్యర్థి ఎంపిక - కేజ్రీవాల్ వినూత్న నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 13:కొత్త పద్ధతికి తెరలేపారు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్. పంజాబ్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ సీఎం అభ్యర్థిని ప్రజలే ఎన్నుకునేలా వినూత్న నిర్ణయాన్ని అమలు పరిచారు. సీఎం అభ్యర్థిని ప్రజలే ఎంచుకునేలా ఫోన్ నెంబర్ ని ఏర్పాటు చేశారు కేజ్రీవాల్. సీఎంగా ఎవరిని ఎనుకుంటారో ఆ నెంబర్ కి ఫోన్ చేసి అభ్యర్థి పేరు చెప్పాలని తెలిపారు. ఈ మేరకు 7074870748నెంబర్ కి ఫోన్ చేయాలని చెప్పారు. కాగా కేజ్రీవాల్ తీసుకున్న నిర్ణయం సంచలనానికి దారి తీసింది. ఇప్పటి వరకు ఏ పార్టీ కూడా ఇటువంటి నిర్ణయాన్ని తీసుకుని ఉండదు.

దేశ చరిత్రలోనే సీఎం అభ్యర్థిని ప్రజలే ఎన్నుకోవడం ఇదే తొలిసారి కావొచ్చు.. ఫోన్ చేసి గానీ, వాట్సాప్ లో మెసేజ్ ద్వారా గానీ ప్రజలు అభిప్రాయం చెప్పొచ్చు. జనవరి 17 సాయంత్రం 5 గంటల లోపు ప్రజలు తమ అభీష్టాన్ని చెప్పాలన్నారు కేజ్రీవాల్. వాస్తవానికి ఆప్ సీఎం అభ్యర్థిగా భగవంత్ మన్ ఉన్నా ఆయనపై చాలా మంది నేతలు, ప్రజలు అసంతృప్తితో ఉన్నారు. ఆ విషయంలో కేజ్రీవాల్ స్పందించారు. భగవంత్ మన్ తనకు అత్యంత కావాల్

అక్రమ వడ్డీ వ్యాపారులపై పోలీసుల కొరడా

– రెండు కోట్ల మూడు లక్షల విలువగల ప్రాంసరీ నోట్లో స్వాధీనం..

రాజన్న సిరిసిల్ల, జనవరి 13:(నేటినిజం ప్రతినిధి):చందుర్తి మండల కేంద్రంలో అక్రమ వడ్డీ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారని సమాచారం మేరకు గురువారం చందుర్తి సీఐ శ్రీలత. ఎస్సై శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో మోతే మంగ ఇంటిపై పోలీసులు దాడులు నిర్వహించి రెండు కోట్ల మూడు లక్షల విలువగల ప్రాంసరీ కాగితాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రాంసరీ కాగితాల తో పాటు 50 వేల నగదు. డబ్బులను లెక్కించే యంత్రం వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను వేములవాడ డిఎస్పి చంద్రకాంత్ చందుర్తి పోలీస్ స్టేషన్ లో వివరాలను వెల్లడించారు. ఇదే గ్రామానికి చెందిన ఎన్నారై రాములు గల్ఫ్ వెళ్లగా ఆమె భార్య మంగ గ్రామంలో వడ్డీ వ్యాపారం నిర్వహిస్తుండగా అందిన సమాచారం మేరకు దాడులు చేయగా కోటీ యాభై ఎనిమిది లక్షల ప్రాంసరీ నోట్ లు. 44 లక్షల సాదా బైనామాలు. 50 వేల నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని డిఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ చంద్రకాంత్ మాట్లాడుతూ గ్రామాల్లో వడ్డీ వ్యాపారం నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వడ్డీ వ్యాపారులపై దాడులు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో వడ్డీ వ్యాపారం నిర్వహిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీలత. ఎస్సై శ్రీకాంత్ పాల్గొన్నారు,

మెల్విన్ జోన్స్ ఘనంగా పుట్టినరోజు వేడుకలు

రోగులకు పండ్లుపంపిణీ, క్రీడాకారులకు ఆర్థిక సహాయం

రాజన్న సిరిసిల్ల, జనవరి 13:(నేటినిజం ప్రతినిధి): లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ అలాగే హాస్పిటల్ సిబ్బందికి సానిశానిటైజర్స్ బాటల్స్ పంపిణీ చేశారు. జిల్లాలోని ఎంజీ ఎఫ్ క్లబ్ మెంబెర్స్ ని ఘనంగ సన్మానించడం జరిగింది.అలాగే వేములవాడ రూరల్ మండలం అచ్చన్నపల్లి గ్రామం పేద కుటుంబానికి చెందిన చెందిన క్రీడాకారిణి లు గాదరి శిరీష. ప్రవలికలకు రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం లొ లయన్స్ క్లబ్ అధ్యక్షులు ,, రాపెల్లి శ్రీధర్ సెక్రటరీ వంగపెల్లి ప్రశాంత్ ,, తీగల వెంకటేశ్వర రావు ,, డాక్టర్ నాగం రమేష్ లయన్ సామ వీర రమణయ్య,, చేవుటు దేవరాజు లు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలకు సహకరించిన లయన్స్ క్లబ్ సభ్యులు తీగల వెంకటేశ్వర రావు కి అధ్యకులు రా పెల్లి శ్రీధర్, సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

బీసీ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ తొలగించాలి : కుమారస్వామి

న్యూఢిల్లీ, జనవరి 13:బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, బీసీ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ తొలగించాలని బీసీ దళ్ జాతీయ అధ్యక్షులు దుంద్ర కుమార స్వామి డిమాండ్ చేశారు. గురువారం బీసీ దళ్ ప్రధాన కార్యాలయంలో బీసీల సమస్యలపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ? పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్ట సభల్లో 50శాతం రిజర్వేషన్ కల్పించాలని, అలాగే త్వరలో జనాభా గణనలు కుల గణన చేయాలని డిమాండ్ చేశారు. బీసీలలో అనేక కులాలు ,74 సంవత్సరాల నుంచి వెనక పడుతున్నాయని దానికి గల ప్రధాన కారణం రిజర్వేషన్ రాకపోవడం, కులాల వారీగా జన గణన లేకపోవడమే అని, దీనిపై జాతీయ స్థాయిలో పోరాటాలు చేసి సాధించుకోవాలని తెలియజేశారు. రాజ్యాంగబద్ధమైన హక్కులను పోరాడి సాధించుకోవాలని, పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప అని అన్నారు. త్వరలో వివిధ సమస్యలపై పటిష్టమైన కార్యాచరణతో బీసీ దళ్ ముందుకు సాగుతుందని తెలిపారు.

తెలంగాణ ఉద్యోగుల సంఘం గౌరవ చైర్మన్ ఏ. పద్మ చారి మాట్లాడుతూ?.. తెలంగాణలో బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, అలాగే బీసీ రిజర్వేషన్ల పై ఉన్న క్రిమిలేయర్ తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ దళ్ ఉపాధ్యక్షుడు డాక్టర్ డీపీ చారి, తెలంగాణ ఉద్యోగుల సంఘం ఎల్డర్ కమిటీ మెంబర్ కృష్ణమూర్తి, సయ్యద్, వైస్ చైర్మన్ రాజేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పోలీసు తప్పనిసరిగా బూస్టర్ డోస్ తీసుకోవాలి : ఎస్పీ కోటిరెడ్డి

రంగారెడ్డి, జనవరి 13: సమాజ సంక్షేమం కోసం, భవిష్యత్ తరాల కోసం ప్రతి పోలీసు తప్పనిసరిగా బూస్టర్ డోస్ వేసుకోవాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి సూచించారు.

గురువారం వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో అదనపు ఎస్పీ ఆధ్వర్యంలో గతంలో రెండో రోజు వేసుకున్న పోలీసులకు తొమ్మిది నెలల అనంతరం బూస్టర్ డోస్ వేయించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ.. తూ.గో రెండో వేసుకొని 9160 మందికి ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ వినోద్ రెడ్డి డి ఆర్ డి ఎస్ పి సత్యనారాయణ, ఎస్ బి ఇన్ స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

దీనులకు అండగా దీవెన ఫౌండేషన్ : ఖాకీ కాఠిన్యం నుండి కరుణహస్తాలు

అమరావతి, జనవరి 13:ధీనులకు అండగా కృష్ణా జిల్లా విజయవాడ నగరం, పాయకాపురం ఏరియాలో దీవెన ఫౌండేషన్ స్థాపించింబడింది. ఖాకీ కాఠిన్యం నుండి కరుణ హస్తాలు దీనుల కన్నీరు తుడుస్తున్నాయి. దీవెన ఫౌండేషన్ స్థాపించబడి సుమారు రెండున్నర సంవత్సరములు కావస్తున్నది. కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న కె.నాగరాజు దీవెన ఫౌండేషన్ కు ఆర్గనైజర్ గా ఉంటున్నాడు. చిన్నతనం నుండి సేవపట్ల మక్కువ పుట్టిన ప్రాంత పరిస్థితులు ప్రభావం మరేమో కారణం కావచ్చు కానీ చిన్న నాటి నుండి సేవ పట్ల అధిక ఆలోచనలతో పెరిగినట్ల కె.నాగరాజు తెలుపుతున్నాడు.

దీవెన దివ్యంగురాలి స్ఫూర్తితో.

కానిస్టేబుల్ నాగరాజు ఇంటి పరిసరాలలో ఉండే దీవెన అనే దివ్యాంగురాలు స్ఫూర్తితో ఈ ఫౌండేషన్ స్థాపించడం జరిగిందని తెలిపాడు. ఆ దివ్యాంగురాలుకు అన్నీ మంచంపై కుటుంబ సభ్యులు సేవ చేస్తూ ఉండటం చూచి, చలించిపోయి దీవెన ఫౌండేషన్ స్థాపించానని నాగరాజు అంటున్నాడు.

ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవ కార్యక్రమాలు..

పత్రికలు, సోషల్ మీడియా ఛానెల్స్ ద్వారా ఎవరికైనా అనారోగ్య ఇబ్బందులు తెలిస్తే దీవెన ఫౌండేషన్ ద్వారా వారికీ ఆర్థిక సహకారం అందించడంలో ఫౌండేషన్ ముందుంటున్నది. వెలగలేరు గ్రామానికి చెంది ధీర్ఘకాళిక వ్యాధితో బాధపడుతున్న విలేకరికి, సుమారు 25సంవత్సరాల నుండీ మంచంపై ఉంటున్న పాయకాపురం ప్రాంతంకు చెందిన వ్యక్తికి, గుణదల, అయోధ్య నగర్ ప్రాంతాలకు చెందిన పలువురు క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్నవారికి దీవెన ఫౌండేషన్ సహాయ సహకారాలు అందించింది. దీవెన ఫౌండేషన్ ద్వారా ఇప్పటివరకు 70 మంది చిన్నారు లకు గుండె సంబంధిత వ్యాధులకు, మెదడు వాపు వ్యాధి పిల్లలకు సహాయం చేయడం జరిగినది. క్యాన్సర్ పేషెంట్లకు, వృద్ధులకు, వికలాంగులకు, కరోనాతో మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం జరిగినది. లాక్ డౌన్ సమయంలో రోజుకి 350 మంది చొప్పున 45 రోజులు వివిధ ప్రాంతాల్లో పేదలకు భోజనములు పంపిణీ చేయడం జరిగిందని నాగరాజు తెలుపుతున్నారు.

తోటి ఉద్యోగస్తుల సహకారం మరువలేనిది.

దీవెన ఫౌండేషన్ లో సుమారు 200 మంది సభ్యులుగా ఉన్నారు. వారు వివిధ వర్గాలకు చెందిన వారుగా ఉన్నారు. ఫౌండేషన్ నుండి సహాయ సహకారాలు అందించడానికి ఎప్పుడూ ముందుంటారు. ఎప్పుడు ఖాకీ యూనిఫామ్ తో బిజీగా వుండే తోటి సహచరుల తోడ్పాటు ఎనలేనిది. క్రింది స్థాయి నుండి ఉన్నతాధికారుల సహకారంతో దీవెన ఫౌండేషన్ పలువురికి సహాయ సహకారాలు అందిస్తున్నది. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఎదుటవారికి సహాయ పడాలన్నదే తన తపన అని నాగరాజు తెలుపుతున్నాడు.

సంక్రాంతికి సూర్య నమస్కారాలు...

న్యూఢిల్లీ, జనవరి 13: కోవిడ్–19 మహమ్మారి సమయంలో సూర్య నమస్కారాలకు చాలా ప్రాధాన్యం ఉందని కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ చెప్పారు. జనవరి 14న మకర సంక్రాంతి సందర్భంగా నిర్వహిస్తున్న గ్లోబల్ సూర్య నమస్కార్ కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తోందన్నారు.

75 లక్షల మంది ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అయితే 1 కోటి మందికిపైగా దీనిలో భాగస్వాములవుతారని ఆశిస్తున్నట్లు తెలిపారు. సూర్య నమస్కారాలు చేయడం వల్ల శరీరంలో శక్తి సామర్థ్యాలు, రోగనిరోధక శక్తి పెరుగుతాయని రుజువైనట్లు తెలిపారు. సూర్య నమస్కారాలు చేయడం వల్ల కరోనాను దూరంగా ఉంచవచ్చునన్నారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో ఆయుష్ మంత్రిత్వ శాఖ గ్లోబల్ సూర్య నమస్కార్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు గురువారం వర్చువల్ సమావేశంలో సోనోవాల్ తెలిపారు.

ఆయుష్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ ముంజపర మహేంద్ర భాయ్ మాట్లాడుతూ, సూర్య నమస్కారాలు చేయడం వల్ల మనసు, శరీరం పునరుత్తేజం పొందుతాయన్నారు. జనవరి 14న జరిగే గ్లోబల్ సూర్య నమస్కార్ కార్యక్రమంలో పాల్గొనాలనుకునేవారు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. సూర్య నమస్కారాలను చేసి, ఆ వీడియోలను పోస్ట్ చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా యోగా శిక్షణ సంస్థలు పాల్గొంటాయి. ఇండియన్ యోగా అసోసియేషన్, నేషనల్ యోగా స్పోర్ట్స్ ఫెడరేషన్, యోగా సర్టిఫికేషన్ బోర్డు, ఎఫ్ఐటీ ఇండియా, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు భాగస్వాములయ్యే అవకాశం ఉంది.

ఫారెస్ట్ సర్వే రిపోర్ట్ – టాప్ 3లో ఏపీ, తెలంగాణ

న్యూఢిల్లీ, జనవరి 13:అటవీసర్వే నివేదికని కేంద్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ విడుదల చేశారు. ఈ మేరకు అటవీ విస్తీర్ణంలో గరిష్ట పెరుగుదలను నమోదు చేసిన రాష్ట్రాల్లో ఏపీ, తెలంగాణలు టాప్ 3గా నిలిచాయి. ఏపీ 647చదరపు కి.మీ ఉండగా, తెలంగాణ 632చదరపు కి.మీ ఉంది. ఇండియాలో గత రెండు సంవత్సరాల్లో అడవులు, చెట్ల విస్తీర్ణం 2,261చదరపు కిలో మీటర్ల ఏర పెరిగిందని ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ వెల్లడించింది. ఇక అడవులను పరిమాణాత్మకంగా సంరక్షించడం మాత్రమే కాకుండా గుణాత్మకంగా సుసంపన్నం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తుందని మంత్రి చెప్పారు. కాగా ఫారెస్ట్ సర్వే వివరాల ప్రకారం విస్తీర్ణం పరంగా మధ్యప్రదేశ్ దేశంలోనే అతిపెద్ద అటవీ విస్తీర్ణాన్ని కలిగి ఉంది. అటవీ విస్తీర్ణంలో గరిష్ట పెరుగుదలను నమోదుచేసిన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ (647 చదరపు కి.మీ.), తెలంగాణ (632 చ.కి.మీ.), ఒడిశా (537 చ.కి.మీ)లు టాప్ ఉన్నాయి. దేశంలోని 17 రాష్ట్రాలు/యూటీలు అటవీ విస్తీర్ణంలో ఉన్న భౌగోళిక ప్రాంతంలో 33 శాతానికి పైగా కలిగి ఉన్నాయి. దేశంలో మొత్తం మడ అడవుల విస్తీర్ణం 4,992 చదరపు కిలోమీటర్లు కాగా, 17 చదరపు కిలోమీటర్ల పెరుగుదల నమోదైంది. దేశంలోని మొత్తం అడవులు–చెట్ల విస్తీర్ణం 80.9 మిలియన్ హెక్టార్లు అని, ఇది దేశ భౌగోళిక విస్తీర్ణంలో 24.62 శాతం అని మంత్రి తెలియజేశారు. 2019 అంచనాతో పోలిస్తే, దేశంలోని మొత్తం అడవులు మరియు చెట్ల విస్తీర్ణంలో 2,261 చదరపు కిలోమీటర్ల పెరుగుదల నమోదైంది. ఇందులో అడవుల విస్తీర్ణం 1,540 చ.కి.మీ, చెట్ల విస్తీర్ణం 721 చ.కి.మీ. అటవీ విస్తీర్ణం పెరుగుదల బహిరంగ అడవులలో అధికంగా ఉంది. తర్వాత చాలా దట్టమైన అడవులు ఉన్నాయి.ప్రాంతాల వారీగా మధ్యప్రదేశ్‌లో దేశంలోనే అత్యధిక అటవీ విస్తీర్ణం ఉంది, తర్వాతి స్థానాల్లో అరుణాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్రలు ఉన్నాయి. మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో అటవీ విస్తీర్ణంలో అధికంగా కలిగిన మొదటి ఐదు రాష్ట్రాలు మిజోరం (84.53%), అరుణాచల్ ప్రదేశ్ (79.33%), మేఘాలయ (76.0 0%), మణిపూర్ (74.34%), నాగాలాండ్ (73.90%) రాష్ట్రాలు ఉన్నాయి. 17 రాష్ట్రాలు/యూటీలు అటవీ విస్తీర్ణంలో ఉన్న భౌగోళిక ప్రాంతంలో 33 శాతానికి పైగా అటవీ ప్రాంతాన్ని కలిగి ఉన్నాయి. ఈ రాష్ట్రాలు,జులలో, లక్షద్వీప్, మిజోరాం, అండమాన్ ఉ నికోబార్ దీవులు, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ రాష్ట్రాలు/జులు 75 శాతం కంటే ఎక్కువ అటవీ విస్తీర్ణం కలిగి ఉండగా, 12 రాష్ట్రాలు/జులు.. మణిపూర్, నాగాలాండ్, త్రిపుర, గోవా, కేరళ, సిక్కిం, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్, దాద్రా నగర్ హవేలీ, డామన్ ఉ డయ్యూ, అస్సోం, ఒడిశాలో 33 శాతం నుండి పోలిస్తే దేశంలోని కార్బన్ స్టాక్‌లో 79.4 మిలియన్ టన్నుల పెరుగుదల ఉంది. కార్బన్ స్టాక్‌లో వార్షిక పెరుగుదల 39.7 మిలియన్ టన్నులు ఉంది.

ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తా: మురళీధర్ రావు

హైదరాబాద్, జనవరి 13: కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని, ముఖ్యమంత్రి కేసీఆర్ జైలుకు వెళ్లడం ఖాయమని బీజేపీ సీనియర్ నేత బి..మురళీధర్ రావు అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తాను ప్రత్యక్ష ఎన్నికల్లో బరిలోకి దిగనున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. అయితే, అసెంబ్లీ, పార్లమెంట్‌లో దేనికి పోటీ చేస్తాననే అంశాన్ని పార్టీ నిర్ణయిస్తుందని చెప్పారు. తెలంగాణలో బీజేపీ పరిస్థితి బాగుందని, టీఆర్ఎస్‌కు తామే ప్రత్యామ్నాయం అని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో జరుగుతున్న కొట్లాటలు ఎవరు పరిష్కరిం చాలో ఆ పార్టీ నాయకులకే తెలియకుండా పోయిందని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌ను ఎప్పుడు జైలుకి పంపిస్తారని విలేకరులు ప్రశ్నించగా... సమయం వచ్చినప్పుడని మురళీధర్ బదులిచ్చారు. పంజాబ్‌లో ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా జరిగిన ఘటన ఉద్దేశపూర్వకంగా జరిగినదేనని, దానని వెనుక వెనుక రాజకీయ కోణం ఉందని బీజేపీ జాతీయ నేత మరళీధర్‌రావు అన్నారు. ప్రధాని సెక్యూరిటీపై పంజాబ్ సీఎం, కాంగ్రెస్ నాయకత్వం రాజకీయం చేయడం తగదన్నారు. ఈ ఘటనపైన విచారణ జరుగుతోందని, బాధితులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. ప్రధాని పర్యటనకు వస్తే పంజాబ్ సీఎం, డీజీపీ, సీఎసలు ఎందుకు స్వాగతం పలకలేదని ప్రశ్నించారు.

బీజేపీలో అసంతృప్తి కుమ్ములాటలు: పొన్నం

సిద్దిపేట, జనవరి 13:: రాష్ట్రంలోని బీజేపీలో అసంతృప్తి కుమ్ములాటలు మొదలయ్యాయని మాజీ ఎంపీ, కాంగ్రెస్ నేత పొన్నం ప్రభాకర్ అన్నారు. జిల్లాలోని హుస్నాబాద్‌లో పొన్నం ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ కరీంనగర్ బీజేపీ నాయకులు ఏర్పాటు చేసిన అనమ్మతి సమావేశంపై సంజయ్ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈటెల రాజేందర్ బీజేపీలోకి రావడం సంజయ్‌కి ఇష్టం లేదన్నారు. సీఎం కేసీఆర్‌ను జైలుకు పంపిస్తామని చెప్తున్నారని, మరి ఏ ప్రాతిపదికన జైలుకు పంపిస్తారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు.

రాజన్న ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు

రాజన్న సిరిసిల్ల, జనవరి 13:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ రాజన్న సన్నిధిలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా మొదలయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా కరోనా, ఒమైక్రాన్ ఉధృతి పెరుగుతుండటంతో రాజన్నఆలయంలో అధికారులు పలు ఆంక్షలను విధించారు. స్వామి వారిని ఏకాంతంగా పల్లకి సేవ, ఉత్తర ద్వారా దర్శనమిచ్చారు. కొవిడ్ నిబంధనల దృష్ట్యా భక్తులకు అనుమతి నిరాకరించారు. కొవిడ్ నిబంధల మేరకు భక్తులను ఉత్సవాలకు అనుమతించడం లేదని అధికారులు తెలిపారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా గర్భాలయంలో అభిషేకం, అన్నపూజ రద్దు చేశామని పేర్కొన్నారు.

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన అటవీ విస్తీర్ణం

న్యూఢిల్లీ: రెండు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అటవీ విస్తీర్ణం పెరిగిందని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ తెలిపారు. ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ 2021ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా రిపోర్టులోని అంశాలను ఆయన వెల్లడించారు. దేశంలో 80.9 మిలియన్ హెక్టార్లలో అడవులు, చెట్ల విస్తీర్ణం పెరిగిందన్నారు. గడిచిన రెండేళ్లలో దేశంలో 2,261 చ.కి.మీ. మేర పెరిగిన అడవులు, చెట్ల విస్తీర్ణం పెరిగిందన్నారు. దేశంలో అత్యధిక అటవీ విస్తీర్ణం కలిగి రాష్ట్రంగా మధ్యప్రదేశ్ ఉందని ఆయన తెలిపారు. అటవీ విస్తీర్ణంలో ఏపీలో గరిష్టంగా 647 చ.కి.మీ మేర పెరుగుదల నమోదయిందని ఆయన పేర్కొన్నారు. తర్వాతి స్థానాల్లో తెలంగాణలో 632 చ.కి.మీ. మేర అటవీ విస్తీర్ణంలో పెరుగుదల నమోదయిందన్నారు. ఒడిశాలో 537 చ.కి.మీ. అటవీ విస్తీర్ణం పెరిగిందని మంత్రి భూపేంద్ర యాదవ్ తెలిపారు.

రోజురోజుకూ పెరుగుతున్న కరోనా, ఒమిక్రాన్ కేసులు

న్యూఢిల్లీ, జనవరి 13: దేశంలో కరోనా, ఒమిక్రాన్ కేసులు గంట గంటకు పెరుగుతున్నాయి. ప్రతిరోజు కరోనా కేసులు లక్షల్లో నమోదు అవుతున్నాయి. ఇదిలా ఉండగా, ఒమిక్రాన్ కేసులు కూడా భారీగా పెరిగాయి. దేశంలో ఒమిక్రాన్ కేసుల సంఖ్య 5,488కు చేరింది. మొత్తం 2,162 మంది బాధితులు ఒమిక్రాన్ నుంచి కోలుకున్నారు. దేశంలో 1,367 కేసులతో మహారాష్ట్ర తొలి స్థానంలో ఉండగా, 792 కేసులతో రాజస్థాన్ రెండో స్థానంలో ఉంది. ఢిల్లీలో 549, కేరళలో 486, కర్ణాటకలో 479, పశ్చిమ బెంగాల్‌లో 294, యూపీలో 275 కేసులు నమోదయ్యాయి. తెలంగాణలో 260, గుజరాత్ లో 236, తమిళనాడులో 185 కేసులు నమోదు అయ్యాయి. ఆంధ్రప్రదేశ్ లో 61 ఒమిక్రాన్ కేసులు నమోదయ్యాయి .

జీవీఎల్ లేఖపై స్పందించిన కేంద్ర మంత్రి 'జ్యోతిరాదిత్య సింధియా'

న్యూఢిల్లీ, జనవరి 13:వైసీపీ నేతలు తిరుపతి రేణిగుంట విమానాశ్రయంతో పాటు, సిబ్బంది నివాసం ఉండే క్వార్టర్స్ కు నీటి సరఫరాని నిలిపివేశారని బిజెపి రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు కేంద్రానికి లేఖ రాశారు. ఈ మేరకు ఈ లేఖపై కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పందించారు. కేంద్రం తరఫున ఈ వ్యవహారాన్ని పరిశీలిస్తామని, తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విమానశ్రయంలో ప్రయాణికులకు, సిబ్బందికి ఇకపై ఎంతమాత్రం అసౌకర్యం కలగదని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు. కాగా, ఓ పత్రికలో వచ్చిన కథనం ఆధారంగా జీవీఎల్ కేంద్రానికి లేఖ రాశారు.

వీటుక్కె లామినేషన్ 2.0 తో మళ్లీ వచ్చిన అల్టిమా ప్రొటెక్

హైదరాబాద్, జనవరిః వర్షాకాలం ముగియడంతో ప్రతీ ఒక్కరూ తమ ఇళ్లకు బయటి భాగాలకు రంగులు వేయించడం గురించి ఆలోచిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో ఏషియన్ పెయింట్స్ ఈ సీజన్ ను గొప్పగా ప్రారంభించాలని భావిస్తోంది. నేషనల్, జనవరి12,2022: ఆంధ్రప్రదేశ్, తమిళనాడులలో ఏషియన్ పెయింట్స్ అల్టిమా ప్రొటెక్ కోసం 2020లో టీవీసీ ని ఎక్స్ క్లూజి వ్ గా ఆవిష్కరించిన తరువాత ఈ బ్రాండ్ సరికొత్త కమర్షియల్ తో వచ్చిం ది. భారతదేశం అభిమానించే స్టాండప్ కామెడియన్లలో ఒకరైన అలెగ్జాండర్ బాబు ఇందులో ద్విపాత్రాభినయంతో అలరిస్తారు. ఈ నూతన ఫిల్మ్ లో, గతంలో అల్టిమా ప్రొటెక్ టీవీసీ నటించి దాని విజయంలో భాగ స్వాములైన భగవతి పెరుమాళ్ వంటి వారు కూడా నటించారు. వీక్షకులు ఇప్పుడు పూర్తిగా కొత్త అవ తారంలో వారిని చూడవచ్చు. పెరిగిపోతున్న అంతర్జాతీయ ఉష్ణోగ్రతలు వాతావరణ ధోరణులను ఊహించలేనివిగా చేశాయి. ఓ ఇంటి బయటి గోడలు ఎన్నో రకాల వాతావరణ మార్పులకు గురవుతుంటాయి. భారీ వర్షాలకు, మండే ఎండ లకూ లోనవుతుంటాయి. అలాంటి తీవ్రమైన వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనేందుకు అల్టిమా ప్రొటెక్ ఇప్ప డు లామినేషన్ గార్డ్ సాంకేతికతతో, పదేళ్ళ పర్ ఫార్మన్స్ వారంటీతో వచ్చింది. ఇది ఇంటి బయటి భాగాల కు లామినేషన్ ను అందిస్తుంది. ఎక్స్ టీరియర్ పెయింట్స్ కు దీన్నొక అత్యున్నత ప్రమాణంగా చేసింది. ఈ ఆశయాన్ని దృష్టిలో ఉంచుకొని, నూతన టీవీసీ లామినేషన్ ప్రొటెక్షన్ లో అల్టిమా ప్రొటెక్ ఏ విధంగా అత్యుత్తమమైనదో తెలియజేస్తుంది. ఒగ్లివీ ఇండియా రూపొందించిన భావనకు ప్రఖ్యాత డైరెక్టర్ వాసన్ బాలా దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా ఈ నూతన టీవీ యాడ్ గురించి ఏషియన్ పెయింట్స్ లిమిటెడ్ ఎండీ, సీఈఓ అమిత్ సింగ్లే మాట్లాడుతూ, "ఎక్స్ టీరియర్ పెయింటింగ్ విషయానికి వస్తే, అల్టిమా ప్రొటెక్ అనేది విశ్వసనీయతకు, పనితీరుకు ప్రతీకగా నిలిచింది. వినియోగదారులు ఈ ఉత్పాదన వినియోగించినప్పుడు, వారు తమ ఇళ్లకు పెయింట్ మాత్రమే వేసుకున్నట్లు కాదు, వాతావరణ హానికర ప్రభావాల నుంచి రక్షణగా లామి నేషన్ కూడా చేసుకున్నట్లు. గతంలో మా క్యాంపెయిన్ వినియోగదారుల ప్రవర్తనలో మార్పుపై దృష్టి పెట్టిం ది. దాంతో ఇంటి లామినేషన్ పై సందేహాలతో అనేక మంది మా డీలర్ల వద్దకు వచ్చారు. అది మాకు గొప్ప విజయం. దాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేలా సంగీతద్వయం అల్టిమా ప్రొటెక్ ఎంత గొప్ప హోమ్ లామినేషన్ పెయింట్ అని సంభాషించుకోవడంతో మళ్లీ తిరిగి వచ్చాం" అని అన్నారు. ఒగ్లివీ అండ్ మాథర్ ఇండియా చీఫ్ స్ట్రాటజీ ఆఫీస్ ప్రేమ్ నారాయణ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, "2019 లో మేం చేసిన క్యాంపెయిన్ 'లామినేషన్ పెయింట్' ను ఆంధ్రప్రదేశ్ ప్రజల్లో ఎక్స్ టీరియర్ పెయింట్స్ కు ఓ ప్రమాణంగా నిలబెట్టింది. లామినేషన్ పెయింట్ అంటేనే ఏషియన్ పెయింట్స్ అల్టిమా ప్రొటెక్ అనేలా చేయాలన్నది ఈ క్యాంపెయిన్ ద్వారా మా ఉద్దేశం. వాన, దుమ్ము, వేడి నుంచి తమ ఇళ్లకు రక్షణ కల్పించేది ఈ పెయింట్ మాత్రమే అని ఆంధ్రప్రదేశ్ ప్రజలు దీని రక్షణను విశ్వసిస్తున్నారు" అని అన్నారు. ఏషియన్ పెయింట్స్ నూతన టీవీసీని దిగువ లింక్ పై చూడండి: యూట్యూబ్ లింక్:: https://www.youtube.com/watch?v=3ouxrdbiakn మీరు మీ టీవీ ఆన్ చేసినప్పుడు, మా తాజా కమర్షియల్ చూడడం మరువకండి.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.